ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 వరంగల్ రూరల్
బుధవారం 23, ఆగస్టు 2017



ఆడపడుచులకు బతుకమ్మ చీరలు



మైలారంలో డబుల్ బెడ్‌రూమ్ పనులను పరిశీలిస్తున్న ప్రశాంత్‌జీవన్ పాటిల్

- దసరా పండుగకు పంపిణీ చేస్తాం...
- రైతులకు న్యాయం చేసేందుకు భూ రికార్డుల శుద్ధీకరణ
- శ్మశానవాటికకు రూ.10లక్షలు కేటాయింపు
- కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ రాగన్నగూడెంలో పర్యటన

20





సీతారాంపురంలో అపరిశుభ్రంగా తాగునీటి కుండి

కార్యదర్శుల కొరత..
ప్రగతి పడక

- నాలుగు ఊళ్లకు ఒక్కరే దిక్కు
- జిల్లాలో 39 గ్రామ కార్యదర్శుల పోస్టుల ఖాళీ
- అధిక పనిభారంతో ఇబ్బందులు
- కుంటుపడుతున్న అభివృద్ధి
- అరకొర సేవలతో ప్రజల అవస్థలు
- ఏళ్లు గడుస్తున్నా భర్తీకి చర్యలు శూన్యం



సీతారాంపురంలో రోడ్డు పక్కనే నిలిచిన బురద

పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలు.. అవి అభివృద్ధి చెందితేనే దేశం మరింత ముందుకుపోతుంది. అన్ని రంగాల్లోనూ స్వయంసమృద్ధి సాస్తుంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని ఆయా గ్రామపంచాయతీల్లో కార్యదర్శుల కొరత తీవ్రంగా ఉంది. ఒక్కొక్క కార్యదర్శికి మూడు నుంచి నాలుగు గ్రామాలు అప్పగించడంతో పనిభారం పెరిగి విధులకు పూర్తిగా న్యాయం చేయలేకపోతున్నారు. మొత్తం 15మండలాల్లో 269గ్రామ పంచాయతీల్లో 121మంది పని చేస్తున్నారు. ఈ నేపథ్యలో సమస్యలను పరిష్కరించలేకపోతున్నారు. అరకొర సేవలతో ప్రజలు అవస్థలను ఎదుర్కొంటున్నారు. అయితే గ్రామాలు మరింత అభివృద్ధి చెందడానికి, పూర్తిగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడానికి మరో 39మందిని ప్రభుత్వం నియమించాల్సి ఉంది.

-పరకాల

2



పోలీసు శాఖలో..
లేఖాస్త్రాల జోరు

- ఒకరిపై మరో కరు ఆరోపణలు
- గుప్పించుకుంటున్న అధికారులు
- బయటపడుతున్న బండారాలు..
- రచ్చకెక్కుతున్న అవినీతి బాగోతాలు
- రాజధానికి చేరుతున్న లేఖల లొల్లి

పోలీసు శాఖలో లేఖల యుద్ధం షురువైంది. తమ అధికారి అవినీతి పడుడంటూ సహచర ఉద్యోగులు కరపత్రాల ద్వారా ప్రచారాన్ని ప్రారంభించారు. గతవారంలో రోజులుగా పత్రిక కార్యాలయాలకు అజ్ఞాత వ్యక్తు లు లేఖలను పంపుతున్నారు. జిల్లాకు చెందిన ఓ ఉన్నతాధికారి అవినీతి కి పాల్పడుతున్నారని వివరించారు. అయితే ఈస్ట్ డివిజన్‌లోని సబ్ డివిజన్ కేంద్రానికి చెందిన ఇద్దరు అధికారుల మధ్య గొడవలే లేఖల రూపంలో బయటకు వచ్చినట్టు తెలిసింది.

- ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్

8

బొచ్చు సమ్మయ్యకు కన్నీటి వీడ్కోలు

పరకాలలో ముగిసిన అంత్యక్రియలు



బొచ్చు సమ్మయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, నగర సీపీ సుధీర్‌బాబు

8

మూగ జీవాల దరికి
వైద్యసిరి..

- త్వరలో అందుబాటులోకి రానున్న సంచార పశువైద్య సేవలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాకు 10 వాహనాల కేటాయింపు

సెంటర్ స్ప్రెడ్‌లో...

కార్యదర్శుల కొరత.. ప్రగతి పడక

● నాలుగు గ్రామాలకు ఒక్కరే దిక్కు ● కుంటుపడుతున్న అభివృద్ధి పనులు ● 39 జీపీ కార్యదర్శుల ఖాళీ



పర్వతగిరిలో కార్యదర్శికి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం ఇస్తున్న గ్రామస్థులు

■ పరకాల

జిల్లాలో గ్రామపంచాయతీ కార్యదర్శుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. సరిపడా సిబ్బంది లేకపోవడం, పనిభారం పెరగడంతో ఉన్న కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదు. ఒక్కో కార్యదర్శికి మూడు నుంచి నాలుగు గ్రామాలను అప్పగించడంతో ప్రగతి నత్తనడకన సాగుతోంది.

ఇన్‌చార్జీల పాలనలో ప్రజల అవస్థలు..

ఏళ్ల తరబడిగా కార్యదర్శుల నియామకాలను పక్కన బెట్టారు. పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసి పారిశుధ్యం, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడటంలో కీలకంగా వ్యవహరించాల్సిన పంచాయతీ కార్యదర్శుల పోస్టుల కొరత తీవ్రంగా ఉంది. దీని వల్ల ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. పన్నుల వసూలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, తాగునీటి సమస్యలు తదితర వాటికి పరిష్కారం చూపే బాధ్యత కార్యదర్శులదే. పోస్టులు భారీగా ఖాళీగా ఉండటంతో ఉన్న కార్యదర్శులకే అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారిపై పనిభారం పెరిగింది. దీంతో ఎక్కడి సమస్యలు అక్కడే కొట్టుమిట్టాడుతున్నాయి.

39మంది కార్యదర్శులు అవసరం

జిల్లాలో 39మంది కార్యదర్శులు అవసరం ఉన్నట్లు అధికారులు ప్రతిపాదనలు పంపించారు. 269గ్రామ పంచాయతీలకు గాను 121మంది కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. 160క్లస్టర్లకు గాను మరో 39మంది కార్యదర్శులను నియామకం చేయాలి. అయినప్పటికీ ఒక్కొక్క కార్యదర్శికి మూడు లేక నాలుగు 4గ్రామపంచాయతీలను అప్పగిస్తూ మరింత భారం మోపుతున్నారు.

ప్రతీ ఊరికి ఒకరు ఉండాలి..

ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతీ గ్రామ పంచాయతీకి ఒక కార్యదర్శి ఉండాలి. కానీ, కార్యదర్శుల కొరత మూలంగా నాలుగు గ్రామాలకు ఒకరిని కేటాయించారు. జిల్లా వ్యాప్తంగా 160క్లస్టర్లలో పంచాయతీ కార్యదర్శులు లేకపోవడంతో ఉన్న వారిపైనే అదనపు భారం పడుతుంది. తమకు కేటాయించిన గ్రామపంచాయతీతో పాటు మరో మూడు నాలుగు గ్రామ పంచాయతీల అదనపు బాధ్యతలు చేపట్టాల్సి ఉండటంతో వారు పూర్తిస్థాయిలో అభివృద్ధిపై దృష్టి సారించలేకపోతున్నారు. ప్రధాన గ్రామపంచాయతీలకు కూడా ఇన్‌చార్జిలే దిక్కయ్యారంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలోని ప్రతి పంచాయతీ కార్యదర్శులకు మిగతా పంచాయతీల బాధ్యతలను అప్పగించడంతో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై పూర్తిస్థాయిలో సమయం కేటాయించలేకపోతున్నారు.

నిరుద్యోగుల ఎదురు చూపులు..

జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతన మండలాలు ఏర్పడడంతో నిరుద్యోగులు కార్యదర్శుల పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేస్తూ పంచాయతీ కార్యదర్శులను నియమించాల్సి ఉన్నప్పటికీ వాటి ఊసు కూడా ఎత్తడం లేదు. ఎన్నో ఏళ్లుగా ఖాళీపోస్టులను భర్తీ చేయాలని సంబంధిత అధికారులు ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు పంపించినప్పటికీ ప్రభుత్వం వాటి జోలికూడా తీయడం లేదు.

34రకాల విధులు..

పంచాయతీ కార్యదర్శులు పరిపాలన సంక్షేమం, సమన్వయం కోసం 34విధులను చేపట్టాల్సి ఉంది. రికార్డుల నిర్వహణ, గ్రామసభల ఏర్పాటు, పన్నుల వసూలు, గ్రామపంచాయతీ తీర్మాణాల అమలు, భూముల, ఆస్తుల పరిరక్షణ దుర్వినియోగంపై ఉన్నతాధికారులకు నివేధిస్తారు. కల్యాణలక్ష్మీ లబ్ధిదారుల ధ్రువీకరణ, జనన, మరణ దస్త్రాల నిర్వహణ, మహిళా శిశు సంక్షేమ పథకాల సక్రమ అమలు, లబ్ధిదారుల గుర్తింపు, వివిధ రుణాల పంపిణీ, పింఛన్ల పంపిణీలో సహకరించాలి. గ్రామాల్లో పలు అవసరాలను గుర్తించి పరిష్కరించే దిశగా ప్రణాళికల రూపకల్పన చేపట్టాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయడమే కాక పొదుపు సంఘాలను పోత్సహించేలా విధులు నిర్వర్తించాలి.

పేరుకుపోతున్న సమస్యలు..

వర్షాకాల సీజన్‌లో దోమల స్వైరవిహారం, పారిశుధ్యం అధ్వానంగా ఉండటంతో జ్వరాలు ప్రభలుతున్నాయి. ఈ తరుణంలో నిత్యం పంచాయతీ కార్యదర్శులు తమకు కేటాయించిన గ్రామాల్లోకి వెళ్లి కిందిస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాల్సి ఉంటుంది. మంచినీటి పథకాల క్లోరినేషన్ పూర్తిస్థాయిలో చేపట్టని పరిస్థితి ఉంది. పూర్తిస్థాయి బాధ్యత ఉన్న గ్రామస్థాయి అధికారుల కొరతే కారణం. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి విషయాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం సమస్యను గుర్తించి ఏర్పడ్డ ఖాళీలపై దృష్టి పెట్టి పంచాయతీలకు కార్యదర్శుల నియామకం పూర్తిస్థాయిలో భర్తీ చేసి సమస్యలు దూరం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం : అనిల్‌కుమార్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి

జిల్లాలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ కార్యదర్శుల పోస్టుల ఖాళీలపై ఇప్పటికే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలను పంపించాం. 269గ్రామపంచాయతీలను 160క్లస్టర్లుగా విభజించగా 121మంది కార్యదర్శులు విధులు చేపడుతున్నారు. మరో 39మంది కార్యదర్శుల అవసరం ఉంది. సర్దుబాటు దోరణి ద్వారా ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. వర్షాకాలం కావడంతో పారిశుధ్యం, తాగునీటి విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మండల, గ్రామస్థాయి అధికారులను అప్రమత్తం చేశాం.

వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయం

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



వైద్యశిబిరంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి

పరకాల : ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టులకు ఉచిత వైద్యశిబిరాన్ని పోపా ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పట్టణంలోని పద్మశాలి భవనంలో లలితానర్సింగ్‌హోం, పోపా ఆధ్వర్యంలో రేగొండ, శాయంపేట, పరకాల, దామెర, చిట్యాల మండలాలకు చెందిన జర్నలిస్టులకు మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ పోతాని రాజేశ్వరప్రసాద్-లలితాదేవి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు డాక్టర్ రాజేశ్వరప్రసాద్ లలితాదేవిని శాలువాతో సత్కరించి మెమెంటోను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్‌మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, డాక్టర్లు నవీన్‌కుమార్, వినయ్‌కుమార్, వెంకటరత్నం, అభిరాం, రాజ్‌కుమార్, గౌతమి, పోపా నాయకులు సదానందం, నిరంజన్, రవీందర్, దేవేందర్, సత్యనారాయణ, అశోక్, రాజేందర్, లక్ష్మణ్, శ్రీనివాస్, శ్రీధర్, సంతోష్, నరేందర్, మధుసూదన్ అనిల్, పూర్ణచందర్, రమేష్, భిక్షపతి పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్‌గౌడ్

ఆత్మకూరు : ప్రభుత్వం అధికార లాంఛనంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ముస్లింలకు టీఆర్ఎస్ ప్రభుత్వం తలొగ్గి సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని విస్మరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని మరిచి సంపన్న వర్గాలకు కొమ్ము కాస్తుందన్నారు. తెలంగాణలో ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పింగిళి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మార్త రంజిత్‌కుమార్, అధికార ప్రతినిధి వెల్దె సదానందం, జిల్లా కార్యవర్గ సభ్యుడు బయ్య మాలగాం, బీజేవైఎం మండల అధ్యక్షుడు బలవంతుల రాజు, నాయకులు సముద్రాల సురేష్, తక్కళ్ల తిరుపతి, పెంచికలపేట సొసైటీ వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, రేవూరి రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



లాంఛనంగా చేస్తున్న అంత్యక్రియల్లో గాల్లోకి కాలుస్తున్న పోలీసులు

సమ్మయ్యకు కన్నీటి వీడ్కోలు

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీమంత్రి బొచ్చు సమ్మయ్య హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతిచెందగా.. మంగళవారం పరకాలలో అంత్యక్రియలు జరిగాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య నిర్వహించారు. రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరై సమ్మయ్య భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి, నివాళులర్పించారు.

- పరకాల



రోదిస్తున్న కుటుంబసభ్యులు



పుష్పగుచ్ఛాన్ని ఉంచుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పుష్పగుచ్ఛాన్ని ఉంచుతున్న గండ్ర

అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నా..!



రాగన్నగూడెంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి : నియోజక వర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని, అంతర్గత రోడ్ల కోసం కోట్ల రూపాయాలు ఖర్చు చేస్తున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని రాగన్నగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ మీకు అందుబాటులో ఉంటున్నానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రతీ ఒక్కరికి సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నానన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన న్యాయం చేకూరే విధంగా పథకాలు రూపొందించి ప్రతీ పేదవాడికి న్యాయం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రెంటాల గోవర్దన్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షుడు జీనుగు అనిమిరెడ్డి, నర్సింహనాయక్, శ్రీనివాస్, ప్రసాద్, రవి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ..

మండలంలోని గట్టికల్ గ్రామంలో మంగళవారం అనారోగ్యంతో చిన్నాల రాంచంద్రయ్య(65) మృతి చెందాడు. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే దయాకర్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించి, మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తరపున సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ఎక్సైజ్ సీఐ కొట్టినందుకు రాస్తారోకో



ఆందోళనకారులతో మాట్లాడుతున్న ఎస్సై నాగ్‌నాథ్

నర్సంపేట టౌన్: దుగ్గొండి మండలం గోపాలపురంలో ఈత చెట్లను జేసీబీతో తొలగించావంటూ అదే గ్రామానికి చెందిన జేసీబీ నిర్వాహకుడు నీలం పైడయ్యను నర్సంపేట ఎక్సైజ్ సీఐ శశికుమారి అకారణంగా కొట్టాడు. దీనికి నిరసనగా మున్నూరుకాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో బాధితుడు పైడయ్య నర్సంపేటలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదురుగా గల ప్రదాన రహదారిపై మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు పైడయ్య మాట్లాడుతూ గోపాలపురానికి చెందిన బుచ్చయ్య పొలంలో పెరిగిన ముళ్లపొదలను తొలగించడానికి జేసీబీని అద్దెకు తీసుకున్నట్లు తెలిపాడు. ముళ్లపొదలను డ్రైవర్ తొలగించే క్రమంలో కొన్ని కల్లుపారని ఈతచెట్లు కూలిపోవడంతో గీత కార్మికులు ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేశారన్నారు. మాట్లాడేందుకు రావాలని పిలిచిన ఎక్సైజ్ సీఐ గౌడ కులస్థులు చేసిన ఫిర్యాదులో తన పేరు లేకున్నా అకారణంగా కొట్టారని ఆరోపించారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై నాగ్‌నాథ్ ఆందోళన జరిగే ప్రదేశానికి చేరుకొని రాస్తారోకోను విరమించాలని కోరారు. ఎక్సైజ్ సీఐ క్షమాపణ చెప్పే వరకు ఆందోళన విరమించమని తేల్చిచెప్పారు. దీంతో ఎక్సైజ్ సీఐతో ఎస్సై ఫోన్‌లో మాట్లాడి సమస్య సద్దుమనిగేలా చేశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు శాంతికుమార్, సూర్యప్రకాశ్, తోకల నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌తో పాటు నర్సంపేట, దుగ్గొండి మండలానికి చెందిన గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఒగ్లాపూర్‌లో గొర్రెల పంపిణీ

దామెర : యాదవుల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న గొర్రెల పంపిణీ కార్యక్రమం ఈ నెల 23న నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి టి.ప్రవీణ ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10గంటలకు మండలంలోని ఒగ్లాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జిల్లా పశువైద్యాధికారి వెంకయ్యనాయుడు, తదితరులు హాజరవుతున్నట్లు వివరించారు. కాగా గ్రామంలో 24యూనిట్ల సభ్యులకు గానూ 12యూనిట్ల సభ్యులకు గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు



వ్యాక్సిన్లు వేసే కార్యక్రమంలో పాల్గొన్న డీఐవో రాంమనోహర్

వరంగల్ రూరల్ కల్చరల్ : జిల్లాలోని పలు మండలాల్లో అంగన్‌వాడీ సెంటర్లు, పాఠశాలల్లో విద్యార్థులకు, చిన్నారులకు మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్లు వేసే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డీఐవో డాక్టర్ రాంమనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంగళవారం రూరల్ జిల్లాలోని చెన్నారావుపేట సూరిపెల్లి, బానోజిపేట, మహేశ్వరం, ఖానాపూర్, అశోక్‌నగర్ సెంటర్లలో అంగన్‌వాడీ సెంటర్లు పాఠశాలల్లో మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్లను వేశారు. ఈ సందర్భంగా డీఈఎంవో డాక్టర్ పి.స్వరూపరాణితో కలిసి సెంటర్లను డీఐవో డాక్టర్ రాంమనోహర్ పరిశీలించారు. ఎటువంటి ఇబ్బంది పరిస్థితులు తలెత్తకుండా 108, 104, ఆర్‌బీఎస్‌కే వాహనాలు, డాక్టర్లు, నర్సులు, సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ప్రతీ పీహెచ్‌సీ పరిధిలో వాహనాలను అందుబాటులో ఉంచారు. నర్సంపేట ప్రాథమిక ఆస్పత్రిలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డాక్టర్ జాన్సన్ ఇతర పిల్లల వైద్యులను అందుబాటులో ఉంచారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి



కుమారస్వామి

ఖానాపురం: చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఖానాపురం శివారు పెద్దమ్మగడ్డలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇదే గ్రామానికి చెందిన మొలుగూరి కుమారస్వామి(43) సోమవారం గ్రామ శివారులో ఉన్న మర్రి చెట్టుపైకి ఎక్కి ప్రమాదవశాత్తు జారిపడటంతో గాయపడ్డాడు. వెంటనే ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి చనిపోయాడు.

వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అశోక్ ఆనంద్

డీఎంహెచ్‌వో కార్యాలయంలో సమీక్షా సమావేశం

వరంగల్ రూరల్ కల్చరల్: 9 నెలల నుంచి 15 సంవత్సరాల చిన్నారులకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేసే క్రమంలో కొంతమందికి రియాక్షన్ వస్తున్నాయని కనుక వైద్యులు అప్రమత్తంగా ఉండి టీకాలు వేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అశోక్ ఆనంద్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రియాక్షన్‌పై పీహెచ్‌సీ పరిధిలోని సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు. ఒకవేళ రియాక్షన్ అయితే ఏవీఎఫ్ఐ కిట్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ అశోక్ ఆనంద్, డీఐవో డాక్టర్ రాంమనోహర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ అనురాధ, ఎస్‌వో కాంతారావు, డీఈఎంవో డాక్టర్ పి.స్వరూపారాణి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో పాల్గొన్న వైద్య అధికారులు

'నాటిన ప్రతీ మొక్కను జియోట్యాగింగ్ చేయాలి'

వరంగల్ రూరల్ : హరితహారంలో నాటిన ప్రతీ మొక్కను జియోట్యాగింగ్ చేయాలని పర్యావరణ అటవీ, శాస్త్రీయ సాంకేతిక మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరి రంజిత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హరితహారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో హరితహారంలో భాగంగా ఇప్పటి వరకు దాదాపు 98 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు అక్బర్, డీఎఫ్‌వో పురుషోత్తం, డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మినీ లోకం



సినిమాలు

● పరకాల

జయ డీలక్స్ : జయ జానకీ నాయక

కాకతీయ : లై

నటరాజ్ : నక్షత్రం

● నర్సంపేట

రాంరాజ్: : నేనే రాజు నేనే మంత్రి

జయశ్రీ : ఫిదా

అరవింద : జయ జానకీ నాయక

'ట్రాక్టర్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలి'

దుగ్గొండి: మండలంలోని పలు గ్రామాల రైతులు ట్రాక్టర్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ అధికారి దయాకర్ తెలిపారు. ఆయన దుగ్గొండిలో మంగళవారం మాట్లాడుతూ మండలానికి పది ట్రాక్టర్లు వచ్చాయని, కావాల్సిన రైతులు ఇటీవల తీసిన పహాణీ నకలు, పాస్ ఫొటోతో కార్యాలయంలో సమర్పించాలన్నారు. రైతు సంఘాలకు, మహిళా సంఘాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు.

'పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ రీజినల్ ఆర్గనైజర్ కమరున్నిసాబేగం

నర్సంపేట: పిల్లలకు తల్లిదండ్రులు వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని ఐసీడీఎస్ రీజినల్ ఆర్గనైజర్ కమరున్నిసాబేగం అన్నారు. మండలంలోని రామాలయం వీధిలోని అంగన్ వాడీ కేంద్రంలో ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 9 నెలలుగా 15 ఏళ్ల లోపు బాలబాలికలకు కమరున్నిసాబేగంతో పాటు నగరపంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారా యణగౌడ్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణతో కలిసి వైద్య సిబ్బందిచే టీకాలను వేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో పద్మ, డీసీపీవో మహేందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్ నల్లా భారతి, కౌన్సిలర్లు వాసం కరుణ, బండి ప్రవీన్, నాయకులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట: మీజిల్స్ రుబెల్లా టీకాలు చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రాంమోహన్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని సూరిపెల్లి, లింగగిరి గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు వేస్తున్న టీకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మీడియా అధికారి స్వరూపరాణి, డాక్టర్ వీరిన్, హెచ్‌ఎం అనిత, హెచ్‌వీ మరియారాణి, గౌసొద్దీన్,మూసామహమ్మద్,శివాజీ,మౌనిక,ప్రానిస్కా, పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి: మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో మంగళవారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మీజెల్స్ రుబెల్లా వ్యాక్సిన్ టీకాలనుడిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటరమణ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి టీకాలు వేయాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రేకంపల్లి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నందు విద్యార్థులకు టీకాలు వేశారు. మండలంలోని గుడ్డెల్గులపల్లి, ముద్దునూర్, స్వామిరావుపల్లి, దేశాయిపల్లి గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రాలలోని పిల్లలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ భావన, కొంరయ్య, ఉపాధ్యాయులు విజేందర్, చంద్రమౌళి, ఆరోగ్యసిబ్బంది శ్రీనివాస్, సంపత్‌రావు, సురేశ్, రజిత, రోజా, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

'ఏబీవీపీ విద్యార్థులు ఉద్యమించాలి'

నర్సంపేట టౌన్: దేశ రక్షణ కోసం ఏబీవీపీ విద్యార్థులు ఉద్యమించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అంబాల కిరణ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సోల్తి రవి పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త విద్యతో పాటు సమాజంలో వేళ్లూనుకుపోతున్న రుగ్మతలను పారద్రోలడానికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు బోడ నవీన్‌నాయక్, పైండ్ల అర్జున్, కక్కెర్ల శివ, మల్లికార్జున్, మునీందర్, దినేష్, దేవేందర్, అయూబ్, పురుషోత్తం పాల్గొన్నారు.

చలపర్తిలో ఇంటింటా సర్వే

దుగ్గొండి: మండలంలోని చలపర్తి గ్రామంలో మంగలవారం రెవెన్యూ అధికారులు భూమి వివరాల నమోదుకై ఇంటింటా సర్వే చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రతీ రైతు భూమి వివరాలను తెలపాలన్నారు. భూమి ఉన్న రైతును గుర్తించి రికార్డులో నమోదు చేస్తామన్నారు. ఈ సర్వేలో ఎంఆర్ఐ శోభ, వీఆర్‌వోలు కుమారస్వామి, నర్సింహాస్వామి, సరిత, సర్పంచ్ నల్ల రంగారెడ్డి పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్లను పరిశీలించిన 'జేడీ'

దుగ్గొండి: మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మంగళవారం పశుసంవర్ధకశాఖ సహాయ డైరెక్టర్ వెంకయ్యనాయుడు గొర్రెల యూనిట్లను పరిశీలించారు. గ్రామంలో 17 మందికి 21 గొర్రెల చొప్పున ఇవ్వగా జేడీ సందర్శించి గొల్లకుర్మలను వాటి జీవన విధానం అడిగి తెలుసుకున్నారు. యాదవులు మాట్లాడుతూ నాలుగు గొర్రెలు రవాణాలో మృతి చెందాయని నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీలక్ష్మి, యాదవులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల రిజిష్టర్ పరిశీలన

చెన్నారావుపేట: పాఠశాలల్లో విద్యార్థుల హాజరు రిజిష్టర్, విద్యార్థుల సంఖ్యను మంగళవారం స్థానిక ఎంఈవో ఫర్వేజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆధార్ నెంబర్‌లను ఆధార్‌డైస్‌లో నమోదు చేయలన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతీ పాఠశాలను పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంసీవోలు స్వప్న, శ్రీనువాస్, సంపత్, కుమారస్వామి, అనిల్, శిల్పా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి'



గిర్నిబావిలో మాట్లాడుతున్న చైర్మన్ కిష్టయ్య

దుగ్గొండి: విద్యుత్ వినయోగదారుల సమస్యల పరిష్కారానికి వేదిక కృషి చేస్తుందని రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ కిష్టయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మంగళవారం వేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వేదిక దృష్టికి తేవాలన్నారు. సంబంధిత అధికారులపై ఫిర్యాదులు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా మండలంలోని మందపల్లి, పీజీతండ గ్రామాల్లో ఆన్ ఆఫ్ సిస్టం ఏర్పాటుచేయాలని సర్పంచ్ లింగాల రమేశ్, ఎంపీటీసీ లావుడ్య లలితశ్రీనివాస్‌తో పాటు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వేదిక బాధ్యులు చరణ్‌దాస్, ఈశ్వరయ్య, ఆనందరావు, డీఈ, విజయ్, ఏడీఏ కె.రాజు, ఏఈలు శ్రీధర్, నర్సింహులు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన గ్యాంగ్‌వార్

నర్సంపేట: పట్టణంలోని 20 వార్డుల్లో గ్యాంగ్‌వార్ అనే కార్యక్రమం కింద పారిశుధ్య నిర్మూలన పనులను రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. మంగళవారం పట్టణంలోని 2,3వ వార్డుల్లో సుమారు 80 మంది పారిశుధ్య నిర్మూలన సిబ్బంది ఆ వార్డుల్లోని వీధుల్లో కొంతమంది మురికికాల్వలకిరువైపుల పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. అలాగే మురికి కాల్వల్లో పేరుకుపోయిన దుర్గందాన్ని, చెత్తాచెదారాన్ని తొలగించారు. మురికినీరు నిలిచిన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ మందును పిచికారి చేసారు.

వారం రోజుల పాటు అన్ని వార్డుల్లో పారిశుధ్య నిర్మూలన పనులు చేపడతామని చైర్మన్ నాగెల్లి వెంకట నారాయణగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శివరాత్రి వెంకటమ్మస్వామి, బండి ప్రవీణ్, మండల శ్రీనివాస్, వాసం సాంబయ్య, నగర పంచాయతీ మేనేజర్ గణేష్‌బాబు, వర్క్ ఇన్స్‌పెక్టర్ సంపత్, ఏఈ సతీష్, తదితరులు పాల్గొన్నారు.



పనులను పర్యవేక్షిస్తున్న చైర్మన్ నాగెల్లి, కౌన్సిలర్లు

'దళారులను ఆశ్రయించి మోసపోవద్దు'

నర్సంపేట : మండల పరిషత్ కార్యాల యంలో మంగళవారం నర్సంపేట, దుగ్గొండి మండలాలకు చెందిన 109 మంది కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 102 మంది లబ్ధిదారు లకు, దుగ్గొండి మండలంలోని ఏడుగురికి రూ.51 వేల మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, దుగ్గొండి తహసీల్దార్ పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట: మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే మాధవరెడ్డి 82 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్క అశోక్. జడ్పీటీసీ రాంరెడ్డి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ సుభాషిణి, గిర్దావర్ రషీద్ పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మీ చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

● అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో నిర్మించనున్న డబుల్ బెడ్‌రూంల రెండు ఎకరాల ఇళ్ల స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెన్నారావుపేట, కోనాపురం, పాతమగ్దుంపురంతో పాటు పలు గ్రామాల్లో స్థలాలను అధికారులు గుర్తించారన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నర్సంపేట టౌన్: నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం 1988-89 లో స్థానిక వివేకవర్ధిని ఎయిడెడ్ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, అంబటి సత్యనారాయణరాజు, డీఎస్ఆర్ మూర్తి, ఎంవీ కృష్ణారావు, కె.రంగనాథ్, రమణ, వెంకటేశ్వర్లును పూర్వ విద్యార్థులు వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, షేక్‌పాష, నాడెం నగేష్, నాడెం శాంతికుమార్, ఎం.ప్రమోద్, మోతె వేణు, పోతిరెడ్డి రవీందర్‌రెడ్డిలు శాలువాలతో సత్కరించారు. 80 మంది పూర్వ విద్యార్థులకు 40 మంది విద్యార్థులు హాజరై చదువు నేర్పిన గురువులతో సమావేశమై పాతజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.



'ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

ఖానాపురం: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేములపల్లి ప్రకాశ్‌రావు, సర్పంచ్ జాటోతు మంజుల అన్నారు. మంగళవారం మంగళవారిపేట గ్రామంలో గొర్రెల యూనిట్ల పంపిణీ పథకంలో పాల్గొని యాదవులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు గొర్రెల యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లానాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ బొల్లు దూడయ్య, శ్రీను, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఎమ్మెల్యే అరూరి రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్

పర్వతగిరి: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మదర్‌థెరిస్సా మండల సమాఖ్య 11వ వార్షిక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు అభివృద్ధి చెందుతున్నారని, వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు ఆయా గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని మహిళా ప్రతినిధులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ మాదాసి శైలజ, ఎంపీపీ రంగు రజితకుమార్, ఏఎంసీ వైస్‌చైర్మన్ జితేందర్‌రెడ్డి, ఎంపీడీవో కృష్ణయ్య, ఐకేపీ ఏపీఎం అశోక్, మహిళా సమాఖ్య జిల్లాకార్యదర్శిసునిత, వీవోలఅధ్యక్షులుఉషపాల్గొన్నారు.

'విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి'

పర్వతగిరి: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుజ్జ సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బాసాని సారంగపాణి అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం స్థానిక తహసీల్దార్ విజయలక్ష్మికి పార్టీ ఆధ్వర్యంలో మెమొరాండం అందించారు. కార్యక్రమంలో నాయకులు కుడికాల శ్రీధర్, కుసుమ ఏకాంబ్రం, సారంగపాణి, బత్తిని దేవేందర్, సుధాకర్, జలేందర్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణరావు

వయ్యారీ భామ కలుపు మొక్కపై అవగాహన

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల్లో మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ భూమయ్య ఆధ్వర్యంలో మంగళవారం వివిధ పంటల్లో విస్తరిస్తున్న వయ్యారీ భామ కలుపు మొక్కలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయ్యారీ భామ కలుపు మొక్క ద్వారా పంటలకు వివిధ తెగుళ్ల సోకడం ద్వారా రైతులకు, మహిళ కూలీలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ ప్రసన్నకుమార్, డాక్టర్ ప్రవీణ్, హెచ్ఎం ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

'రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయం'

దుగ్గొండి: మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన శ్రీరామాంజనేయ భక్త భజన మండలి సమితి సభ్యులు ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన భక్త భజన సంకీర్తన లు చేసి బహుమతులు గెలిచి గుర్తింపు పత్రాలు పొందారు. మంగళవారం భజన మండలి బృందం సభ్యులైన రాజేశ్వర్‌రావు, మల్లికార్జున్, నరేశ్, రాజు, విజయ్, స్వామి, ఎల్లమ్మ, సారమ్మ, భాగ్యమ్మ, లక్ష్మీ, రత్నామ్మ, లచ్చమ్మ, శివకోటిలు గుర్తింపు పత్రాలను ప్రదర్శించారు. ఈసందర్భంగా సమితి అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం ఆనందనీయమన్నారు.

'ప్రతీ చిన్నారికి వ్యాక్సినేషన్ చేయించాలి'



వ్యాక్సినేషన్ చేయిస్తున్న హెచ్ఎం ఆరెల్లి శ్రీనివాసులు

వర్ధన్నపేట: ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించుకునేందుకు తల్లిదండ్రులు వారి పిల్లలకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్ చేయించాలని అంబేద్కర్‌నగర్ హెచ్ఎం ఆరెల్లి శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండలంలోని బండౌతాపురం శివారు అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల్లో టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుదర్శన్, ఎఎన్ఎం దేవయాని, అనిత, ఆశవర్కర్ రాజేశ్వరీ, ఎస్ఎంసీ చైర్మన్ సంజయ్‌కుమార్, వైస్ చైర్మన్ మేరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో టీకాల కార్యక్రమం

పర్వతగిరి: మండలంలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో మీజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎంఈవో అజాముద్దీన్ మాట్లాడుతూ టీకాల వల్ల చిన్నారులకు తట్టు లాంటి వ్యాధులు రాకుండా కాపాడుకోగలమన్నారు. మండలంలోని ఆయా పాఠశాలల్లో టీకాల కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఈవో ఎన్సీ,సత్యారాజ్,సిబ్బంది పాల్గొన్నారు.

'పల్లె సేవా కేంద్రాలు ముందున్నాయి'

చెన్నారావుపేట: డిజిటల్ సేవాల్లో పల్లె సేవా కేంద్రాలు ముందున్నాయని శ్రీనిధి ఏజీఎం ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని అక్కల్‌చెడ గ్రామైఖ్య సంఘం పనితీరుని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళతో మాట్లాడుతూ పల్లె సమగ్ర కేంద్రాలను గ్రామైఖ్య సంఘాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోనే రూరల్ జిల్లాలోని చెన్నారావుపేట, అక్కల్‌చెడ గ్రామాల్లోని పల్లె సమగ్ర సేవా కేంద్రాలు పైలెట్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. గ్రామాలల్లో మహిళా సంఘాల పనితీరు, పల్లె సేవా కేంద్రాల నిర్వహణ బాగుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఏజీఎం ఆరుణ్‌సింగ్, జనగాం జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఏపీఎం ఈశ్వరయ్య, కట్టయ్య, పావని, మహమ్మద్ రహీమున్నీసాబేగం, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు

నల్లబెల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నదని ఎంపీడీవో మూర్తిరెడ్డి అన్నారు. మండలంలోని రుద్రగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 180 మంది విద్యార్థులకు వక్కల వెంకటేశ్ అనే దాత అందజేసిన స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ మంగ్యానాయక్, హైకోర్టు న్యాయవాది మల్లేష్, వెంకటేశ్, హెచ్ఎం విజేత, గోవర్ధన్, రాజేందర్, అనిల్, లింగయ్య, మనోహర్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఖానాపురం: కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం మండల కేంద్రంలో రెడ్డి సంఘం బాధ్యులు క్షీరాభిషేకం చేపట్టారు. హైదరాబాద్‌లో రెడ్డి హాస్టల్ నిర్మాణం కోసం 10 ఎకరాల స్థలం,రూ.10కోట్ల నిధులు కేటాయించడంతో హర్షం వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకం చేపట్టారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, రామసహాయం ఉపేందర్‌రెడ్డి, రాంనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లబెల్లి : మండలంలోని నారక్కపేటలో అనారోగ్యంతో మంగళవారం మృతిచెందిన మామిడి నర్సమ్మ(65) అనే మృతురాలి దహనసంస్కారాల కోసం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైనాల అశోక్, వక్కల చంద్రమౌళి రూ.1000 నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నర్సమ్మ మృతికి సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేందర్, రమేష్‌కృష్ణ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నులితీగ చెట్లతో పొంచి ఉన్న ప్రమాదాలు

వర్ధన్నపేట: నులితీగ చెట్లు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లపైకి అల్లుకోవడంతో ప్రమాదంగా మారాయి. మండలంలోని దమ్మన్నపేట సబ్‌స్టేషన్ నుంచి గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే వైరుకు తీగలు అల్లుకోవడంతో స్తంభం ఒక పక్కకు ఒరిగిపోయి విద్యుత్ వైరు తెగిపోయేలా తయారైంది. అలాగే వర్ధన్నపేట - దమ్మన్నపేట ప్రధాన రహదారి పక్కనే ఉన్న విద్యుత్ వైర్లకు మొక్కలు అల్లుకోవడంతో ఎప్పుడు తెగిపడుతాయోనని ఈ ప్రాంత ప్రజలు భయపడుతున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు, వైర్లపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని రైతులు, వినియోగదారులు కోరుతున్నారు.



విద్యుత్ వైర్లను అల్లుకోవడంతో ఒక పక్కకు ఒరిగిన స్తంభం

'మట్టి గణపతిని పూజిద్దాం..పర్యావరణాన్ని రక్షిద్దాం'

రాయపర్తి : రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజిద్దామని, తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించి అందరికీ స్ఫూర్తిగా నిలవాలని తెలుపుతూ మండలంలోని మైలారం గ్రామంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శిస్తు రోడ్లపై నినాదాలు చేసుకుంటూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావుల బాస్కర్ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను కాపాడడంతో జీవవైవిద్యాన్ని రక్షించవచ్చన్నారు. 9 సంవత్సరాలుగా పాఠశాల్లో ఉచితంగా మట్టి గణపతులు తయారుచేసి అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, నిర్మల, రోజారాణి, శ్రీనివాస్, శ్యామ్, రమేశ్, అశోక్ పాల్గొన్నారు.



మైలారంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

మార్కెట్ ధరలు (22-08-2017)
కూరగాయల ధరలు (10 కిలోలకు)

పేరు	కనిష్ఠ	గరిష్ఠ
టమాట	400	420
పచ్చిమిర్చి	140	160
దేశిచిక్కుడు	500	520
గోరుచిక్కుడు	240	260
క్యాబేజీ	240	260
కంద	-	-
బెండకాయ	200	220
కాకరకాయ	240	260
ఫ్లవర్	300	320
వంకాయ/చెమ్కి	340	360
బిన్నిస్	340	360
క్యారట్ (హైదరాబాద్)	500	520
కీర దోసకాయ	250	270
బీట్‌రూట్	300	320
ఆలుగడ్డ	120	240
చామగడ్డ	300	320
బీరకాయ	300	320
దోసకాయ	180	200
దొండకాయ	240	260
ధాన్యం (100 కిలోలు)		
విజయమసూరి (కొత్త)	--	--
జైశ్రీరాం	--	--
మక్కలు కొత్తవి (వ్యాపారస్తులు)	1412	1521
జనుములు	3012	3012
ఆవాలు	--	
అనుములు	--	--
మినుములు	--	--
వేరుశనగ(1-4-2014 నుంచి)	2700	4300
కందులు కొత్తవి	3002	4242
పెసర్లు	2500	4825
చిక్కుడు	--	--
సోయాబిన్	--	--
పత్తి (వ్యాపారస్తులు)	4800	5200
జొన్నలు తెల్లవి	--	--
పసుపు (కాడి)	6280	7280
గోల	6380	6880
మిర్చి (జీటీ ఏసీ)	--	--
తేజ	2000	5300
వండర్‌హాట్	1200	2500
యూఎస్ 341 చిల్లీస్	--	--
దీపిక	--	--
మిర్చి (దేశీ)	--	--
మిర్చి (తాలు)	500	1100
పప్పులు		
కంది పప్పు	4900	6000
పెసరపప్పు	5800	6800
మైసూర్ పప్పు	4900	5500
శనిగపప్పు	6000	7300
చక్కెర	1920	2100
ఉల్లగడ్డలు	800	900
బియ్యం		
దొడ్డురకం	1900	2500
విజయమసూరి	4000	4300
స్టీల్, సిమెంట్ ధరలు		
సిమెంట్(బస్తాకు)	320	330
స్టీల్(వైజాగ్)	4400	4550
టిఎంటి	3550	3650
నూనెలు కిలో..		
పల్లినూనె	95.00	100.00
పామోలిన్	58.00	60.00
కాటన్‌సీడ్	59.00	60.00
రైస్‌బ్రాన్	75.00	77.00
నువ్వులనూనె	110.00	115.00
కొబ్బరినూనె	160.00	165.00
గోల్డ్‌డ్రాప్ ప్యాకెట్	85.00	89.00
పామోలిన్ ప్యాకెట్	60.00	62.00
కర్నూల్ ప్యాకెట్	115.00	120.00
బులియన్ మార్కెట్ (10 గ్రాములు)		
బంగారం	30,000	
వెండి	41.500	
ధరలు		
నెక్ ధర 100 కోడిగుడ్లకు		రూ.315

- వరంగల్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గణపురం మత్స్య సొసైటీ అధ్యక్ష ఎన్నిక వాయిదా




ఆందోళన చేస్తున్న టీడీపీ శ్రేణులను అడ్డుకుంటున్న పోలీసులు, రోడ్డుపైకి వస్తున్న టీఆర్ఎస్ శ్రేణులను వెనక్కు పంపిస్తున్న పోలీసులు

ఎన్నిక నిలిపివేతపై టీడీపీ నిరసన

స్వతంత్ర డైరెక్టర్‌ను కిడ్నాప్ చేశారని టీఆర్ఎస్ ఆందోళన

రోడ్డుపై ఇరువర్గాల మోహరింపుతో ఉద్రిక్తత

పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు

గణపురం(జయశంకర్ జిల్లా): జయశంకర్ జిల్లా గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం సరస్సు మత్స్య సహకార సంఘం అధ్యక్ష ఎన్నిక నిలిపి వేస్తున్నట్లు మత్స్య శాఖ అధికారులు మంగళవారం ప్రకటించారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో టీడీపీ బలపరచిన నలుగురు అభ్యర్థులు ఒక స్వతంత్ర అభ్యర్థి, టీఆర్ఎస్ బలపరిచిన నలుగురు అభ్యర్థులు గెలిచిన విషయం తెలిసిందే. ఇందులో స్వతంత్రంగా గెలుపొందిన మునిగాల రమేష్ టీడీపీకి మద్దతు ప్రకటించడంతో అధ్యక్ష ఎన్నిక వివాదస్పదమైంది.

నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ పూర్తైన తెల్లవారి అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరుగుతుంది. మంగళవారం ఉదయం 11గంటలకు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. కానీ, మత్స్య శాఖ అధికారులెవరూ రాకపోవడంతో టీఆర్ఎస్ శ్రేణులు కావాలనే ఎన్నికను ఆపుతున్నారని టీడీపీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు.

డీఎస్పీ దక్షిణామూర్తి ఆధ్వర్యంలో ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్ రోడ్డుపై బైఠాయించిన టీడీపీ శ్రేణులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. టీఆర్ఎస్ నాయకులకు, మత్స్య శాఖ అధికారులకు వ్యతిరేకంగా టీడీపీ కార్యకర్తలు నినదిస్తుండడంతో డీఎస్పీ కలుగజేసుకుని వారిని వెళ్లిపోవాల్సిందిగా హెచ్చరించారు. ఈ సమయంలోనే టీఆర్ఎస్ శ్రేణులు టీడీపీకి వ్యతిరేకంగా నినదిస్తూ రోడ్డుపైకి వస్తుండడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వదిలేశారు.

స్పష్టతలేని ఎన్నికల అధికారి ఉత్తర్వులు..

ఎన్నిక సరైన పద్ధతిలో జరుగలేదని, అర్హులైన వారి పేర్లు జాబితాలో లేవని టీఆర్ఎస్‌కు చెందిన అల్లం స్వామి, పెండాల శ్రీను, అల్లం రవి, నిమ్మలవేని నర్సయ్య, పర్శబోయిన రమేష్, నిమ్మనవేని యాదగిరి మత్స్య కార్మికులు సంబంధిత మంత్రికి ఫిర్యాదు చేశారు. దీంతో అధ్యక్ష ఎన్నికను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జి.కల్యాణ్‌కుమార్ ఓఎస్డీ మత్స్య శాఖ ద్వారా రద్దు ఉత్తర్వులు అందడంతో అధ్యక్ష ఎన్నిక వాయిదా పడింది. కాగా, ఎన్నికల అధికారి వేణుగోపాల్ రద్దు లేఖలో కూడా స్పష్టతలేకపోవడంతో టీడీపీ నాయకులు టీఆర్ఎస్ వైఖరిపై మండిపడుతున్నారు.

ఎన్నికలు జరుగకుండా అడ్డుపడుతున్న స్పీకర్

టీడీపీ డైరెక్టర్లకు బెదిరింపులు

టీడీపీ జయశంకర్ జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు



సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

హన్మకొండ, ఆంధ్రజ్యోతి: గణపురం మత్స్య సహకార సంఘం ఎన్నికలు సజావుగా జరగకుండా స్పీకర్ మధుసూదనాచారి, ఆయన తనయులు అడ్డుపడుతున్నారని, టీడీపీ మద్దతుతో గెలిచిన డైరెక్టర్లను బెదిరించడం ద్వారా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని టీడీపీ జయశంకర్ జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. మంగళవారం హన్మకొండ బాలసముద్రంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గణపురం గణపసముద్రం మత్స్య సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు మంగళవారం ఎన్నికలు జరగాల్సి ఉండగా, అధ్యక్ష పదవిని టీడీపీకి మద్దతునిచ్చిన డైరెక్టర్లు ఎక్కడ గెలుచుకుంటోరన్న భయంతో స్పీకర్, ఆయన కుమారులు ఎన్నికలు జరగకుండా అడ్డుపడ్డారని ధ్వజమెత్తారు.


స్పీకర్ మనుషులు గత రాత్రి నుంచి డైరెక్టర్ల ఇళ్ళకు వెళ్లి వారిని నజరానాలతో లొంగదీసుకునే ప్రయత్నం చేశారని, వినకపోవడంతో బెదిరింపులకు దిగారన్నారు. అప్పటికీ వారు దిగిరాకపోవడంతో అధికార బలంతో ఎన్నికలు నిలిపివేశారన్నారు. మత్స్య సహకార సంఘం ఓటర్లలో ఇంకా కొంత మంది ఓటింగ్‌లో పాల్గొనవలసి ఉన్నందువల్ల అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు ఎన్నికలు జరపకుండా నిలిపివేయాలని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి ద్వారా జయశంకర్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాయించారని తెలిపారు. దీంతో చివరి నిమిషంలో ఎన్నికలు వాయిదావేసినట్టు గణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో నోటీసు అంటించారన్నారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు జరపాల్సిన జిల్లా మత్యశాఖాధికారి వేణుగోపాల్, కలెక్టర్ అధికారపార్టీ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని సత్యనారాయణరావు డిమాండ్ చేశారు.

సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరు అశోక్‌కుమార్, సయ్యద్ మన్సూర్ హుస్సేన్ చాడా రఘునాధరెడ్డి, హన్మకొండ సాంబయ్య, మార్గం సారంగం, ఎండీ రహీం, కుసుమ శ్యాం, గొల్లపల్లి ఈశ్వరాచారి, గణపురం మత్స్య కార్మిక సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

సింగరేణిలో ఓసీపీల పేరుతో కబ్జాలు

మావోయిస్టు పేరుతో భూపాలపల్లి కేటీకే 2వ గని ప్రహారీకి వాల్‌పోస్టర్లు

ఆరా తీస్తున్న పోలీసులు



వెలిసిన వాల్‌పోస్టర్

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి: సింగరేణి ప్రాంతంలో 30 ఏళ్లుగా భూనిర్వాసితులు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు లేవని మావోయిస్టు కేకేడబ్ల్యూ కార్యదర్శి దామోదర్ పేరుతో వెలిసిన వాల్‌పోస్టర్లలో ఆరోపించారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని కేటీకే 2వ గని ప్రహారీకి వెలిసిన వాల్‌పోస్టర్లు కలకలం రేపాయి. కేకేడబ్ల్యూ కార్యదర్శి పేరున వెలిసిన ఈ వాల్‌పోస్టర్ లో పలువురిని హెచ్చరించడం చర్చనీయాంశంగా మారింది.

కాగా, ప్రజలను మభ్యపెట్టి, అమాయకులైన ఎస్సీ, ఎస్టీల విలువైన భూములను లాక్కుని వారికి జీవనం లేకుండా చేశారని ఆ వాల్‌పోస్టర్‌లో పేర్కొన్నారు. ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు కింద 1500ఎకరాలు తీసుకున్నారని, అందులో 100ఎకరాల భూ కుంభకోణం జరుగగా, నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా విచారణ జరిపి ఎనిమిది మందిపై కేసు పెట్టి ఎందుకు రిమాండ్‌కు పంపలేదని ప్రశ్నించారు. ఇప్పుడు టీఆర్ఎస్ అధికారంలో ఉండి కూడా రైతులకు న్యాయం చేసిందేమీ లేదని పేర్కొన్నారు. స్పీకర్ మధుసూదనాచారి, ముగ్గురు కుమారులు ఊళ్లు పంచుకుతింటున్నారని ఆరోపించారు. నాడు ఓసీలు వద్దన్న కేసీఆర్ ఇప్పుడు ఓసీలు తీస్తూ ఊళ్లకు ఊళ్లు ఎందుకు బొందలగడ్డలు చేస్తున్నారో తెలుపాలని ఆ వాల్‌పోస్టర్‌లో పేర్కొన్నారు.

చల్లూరి సమ్మయ్య, మధు, బుర్ర రమేష్, సిద్ధు, చిన్న రాజయ్య భూకబ్జాలకు పాల్పడుతూ జనాన్ని భయపెడుతున్నారని ఇదివరకే చాలాసార్లు హెచ్చరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోకపోతే శిక్ష తప్పదని ఆ వాల్‌పోస్టర్‌లో హెచ్చరించారు. అయితే ఈ పోస్టర్లు అసలివా..? నకిలీవా అనే చర్చ సాగుతోంది. వాల్‌పోస్టర్‌ను తొలగించిన పోలీసులు వాటి విషయమే ఆరా తీస్తున్నారు.

మానుకోటను ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

హెల్మెట్‌లను ధరించి ప్రాణాలను కాపాడుకోవాలి

అవగాహన సదస్సులో మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతిమీనా



హెల్మెట్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా, ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ క్రైం : వాహనదారులు హెల్మెట్‌లు ధరించి రోడ్డు ప్రమాదాలను నివారించి మహబూబాబాద్‌ను ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హెల్మెట్‌పై అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రీతిమీనా, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

స్థానిక ఎన్టీఆర్‌స్టేడియం నుంచి ప్రారంభమైన ద్విచక్రవాహనాల హెల్మెట్ అవగాహన ర్యాలీ వివేకానంద సెంటర్, ఆర్యూబీ మీదుగా నెహ్రూసెంటర్‌కు కొనసాగింది. ఆపై మదర్ థెరిస్సా సెంటర్‌లో నిర్వహించిన హెల్మెట్ అవగాహన సదస్సులో కలెక్టర్ ప్రీతిమీనా మాట్లాడుతూ యుక్తవయస్సులో ఉన్న పిల్లలకు తల్లిదండ్రులు విలువైన ద్విచక్రవాహనాలు కొనిస్తూ హెల్మెట్‌లను ఇవ్వడం మరిచిపోతున్నారన్నారు. జిల్లాలో తొలిసారి నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీకి 16 మండలాల్లోని 18 పోలీస్‌స్టేషన్ పరిధి నుంచి 200 మంది పోలీసులు, జిల్లా కేంద్రంలోని 300 మంది యువకులు ద్విచక్రవాహనాలతో పాల్గొనడం హర్షణీయమని అందుకు కృషి చేసిన పోలీస్ అధికారులను అభినందించారు.

ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ కొత్తజిల్లా ఆవిర్భవించాక 75ద్విచక్రవాహన ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, అందులో 40 మంది ప్రాణాలు కోల్పోగా 60 మందికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారి భద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పట్టణాల్లో కూడా ఇలాంటి ర్యాలీలు, సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.

సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు, నాటికల రూపంలో హెల్మెట్ ప్రాధాన్యంపై అవగాహన కల్పించి అలరించారు.

ఈ కార్యక్రమంలో మానుకోట, తొర్రూరు డీఎస్పీలు రాజమహేంద్రనాయక్, రాజారత్నం, ఎస్‌బీ సీఐ శ్రీనివాసరాజు, ఆర్ఐ నర్సయ్య, ఆర్ఎస్సై సతీష్, డీఎఫ్‌వో కిష్టగౌడ్, డీపీఈవో దశరథ్, డీఈవో నాగేశ్వర్‌రావు, ఎక్సైజ్ సీఐ రమేష్‌చందర్, సీఐలు జబ్బార్, ముత్తులింగయ్య, రాజయ్య, శ్రీనివాస్, రమేష్‌నాయక్, చేరాలు, సాంబయ్య, ఎస్సైలు, ట్రాఫిక్ ఎస్సైలు పాల్గొన్నారు.

రామప్ప ఆలయ ప్రాకారాన్ని పరిశీలించిన పురావస్తు అధికారులు

వెంకటాపురం(రామప్ప) : జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప దేవాలయం తూర్పు ప్రాకారం ఇటీవల కూలిపోగా పురావస్తుశాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆశాఖ ఏఈ జిలానిపాషా మాట్లాడుతూ కూలిన ప్రాంతాన్ని కొలతలు తీసుకున్నామని, త్వరలో పనులు చేపడతామన్నారు. జిల్లా పురావస్తుశాఖ అధికారి మడిపెల్లి మల్లేషం, సర్వేయర్ ప్రశాంత్, రామప్ప కోఆర్డినేటర్ నాగరాజు ఉన్నారు.



ప్రాకారాన్ని పరిశీలిస్తున్న అధికారులు

'పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి'

వడ్డేపల్లి(హన్మకొండ): రిటైర్డ్ పెన్షనర్స్, పర్సన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తూపురాణి సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండ వడ్డేపల్లి టీచర్స్ కాలనీ ఫేస్-1లోని కమ్యూనిటీ హాల్‌లో డి. రామచంద్రాచార్యుల అధ్యక్షతన నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 8 డిమాండ్లపై పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శికి గత జూలై 27న కలిసి ఇచ్చిన మినిట్స్ ప్రకారం 10వ పీఆర్‌సీ రికమండ్ చేసిన మేరకు 70 సంవత్సరాల నుంచి అడిషనల్ క్వాంటం ఇచ్చినట్లు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు తెలంగాణ ఇంక్రిమెంట్ మాదిరిగా పారితోషికం ప్రకటించాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య, శంకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జనవరి నాటికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం

విజన్-2041 లక్ష్యంగా రూపకల్పన

'కుడా' ప్రాజెక్టులపై త్వరలో మంత్రి కేటీఆర్ సమీక్ష

కుడా' చైర్మన్ మర్రి యాదవరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి

వరంగల్ సిటీ: 2018 జనవరి నాటికి వరంగల్ మహానగర మాస్టర్‌ప్లాన్ సిద్ధం కానున్నట్లు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ మర్రి యాదవరెడ్డి వెల్లడించారు. మంగళవారం హన్మకొండలోని 'కుడా' కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజన్-2041 లక్ష్యంగా మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. జనవరి నాటికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలన్న మంత్రి కేటీఆర్ ఆదేశాలకు మేరకు ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. 2013లోనే మాస్టర్‌ప్లాన్ రూపకల్పన జరిగిందని అయితే స్మార్ట్‌సిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగురోడ్డు, టెక్స్‌టైల్ పార్కు వంటి భారీ ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకొని ఆ మేరకు నూతన మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని మంత్రి కేటీఆర్, డిప్యూటీ సీఎం ఆదేశించడంతో ఆ మేరకు నూతన ప్లాన్ రూపకల్పన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

విభిన్న వర్గాల అభిప్రాయాల సేకరణ..

'లీ' అసోసియేట్స్ సంస్థ మాస్టర్‌ప్లాన్ రూపకల్పనలో భాగంగా నగరంలోని వివిధ సంస్థలు, ప్రభుత్వాధికారులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఇలా విభిన్న రంగాలకు చెందిన వారి అభిప్రాయాలను ఇప్పటికే సేకరిస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా మహానగర భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని మాస్టర్‌ప్లాన్ రూపకల్పన చేస్తున్నట్లు యాదవరెడ్డి తెలిపారు. అందరి అభిప్రాయాల సేకరణ తదుపరి జనవరి నాటికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేయాలనే ప్రణాళికలతో ఉన్నట్లు చెప్పారు.

అనుమతులు లేని ప్లాట్లను కొనొద్దు..

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అనుమతులు లేని ప్లాట్లను కొనుగోలు చేయవద్దని, లే-అవుట్ ప్లాట్లనే కొనుగోలు చేయాలని చైర్మన్ యాదవరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొందరు లే-అవుట్‌లుగా చూపిస్తూ విక్రయాలు జరుపుతున్నారని, మడిపల్లిలో ఇలాంటి విక్రయాలు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ఆన్‌లైన్‌లో అన్ని వివరాలు పొందుపరచామని ఆ మేరకు ఆన్‌లైన్‌లో లే-అవుట్ ప్లాట్, డీపీ నెంబర్ వంటి వివరాలను పొందవచ్చన్నారు. లేని పక్షంలో నేరుగా 'కుడా' కార్యాలయాన్ని సంప్రదించవచ్చని యాదవరెడ్డి సూచించారు. అనధికార లే-అవుట్లను గుర్తిస్తున్నామని, ప్లాట్ల విక్రయదారులపై కఠిన చర్యలు చేపడతామన్నారు. త్వరలోనే అనధికార లే-అవుట్ల వివరాలను వెల్లడిస్తామన్నారు. హన్మకొండ కొత్త బస్టాండ్ జంక్షన్ పనులు త్వరలోనే అరంభమవుతాయన్నారు.

మంత్రి కేటీఆర్‌చే సమీక్ష..

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ త్వరలో వరంగల్ నగరానికి రానున్నట్లు మర్రి యాదవరెడ్డి చెప్పారు. మహానగర పాలక సంస్థ, కుడా ప్రాజెక్టులపై సమగ్ర సమీక్ష జరుపుతారని వెల్లడించారు. సమావేశంలో కాకతీయ పట్టణభివృద్ధి సంస్థ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు, కార్యదర్శి మురళీధర్‌రావు, ఏవో సత్యనారాయణ, లీ అసోసియేట్స్ ప్రతినిధులు రాజీవ్‌శుక్లా పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా రాజు



వరంగల్ టౌన్: హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కాశిబుగ్గకు చెందిన బేతి రాజు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ జి.ప్రశాంత్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ చీర భరత్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ

మట్టెవాడ: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్, సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్ టెక్నీషియన్, రిటైల్ మేనేజ్‌మెంట్ రంగంలో ఉచిత శిక్షణతోపాటు ఉపాధి కల్పిస్తామని ఇండియన్ సోషల్ సర్వీస్ ఉపాధి కల్పన కేంద్రం నిర్వాహకుడు ఇమ్మడిశెట్టి దేవేందర్ మంగళవారం తెలిపారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ఈ శిక్షణకు అర్హులు. మరిన్ని వివరాలకు సెంటర్ కోఆర్డినేటర్ 91779 98599, 94406 91816లో సంప్రదించాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా జానపద జాతరలు

వరంగల్ అర్బన్ జిల్లాలో 25న జానపద కళోత్సవం

రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ

వరంగల్ కల్చరల్: తెలంగాణ కోటి రతనాల వీణ మాత్రమే కాదు.. జానపద కళలకు తరగని ఖజానా అని పేర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి ఈ నెలాఖరు వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో జానపద కళా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ చెప్పారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జానపద కళాకారులను గుర్తించి వారిచే కళారూపాలను ప్రదర్శించేలా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా కేంద్రాల్లో సమాచార శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయని, వీటిలో రాష్ట్ర సాంస్కృతిక సారథి కళాకారులు కూడా పాల్గొని ప్రదర్శనలు ఇస్తారన్నారు. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ రూరల్ జిల్లాలో జానపద ఉత్సవాలు నిర్వహించినట్లు చెప్పారు.

అదే విధంగా 24న జనగామ, మహబూబాబాద్, 25న వరంగల్ అర్బన్, 26న జయశంకర్ జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జానపద జాతర నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 31న హైదరాబాద్ రవీంద్రభారతిలో ముగింపు వేడుకలు జరుగుతాయన్నారు. ప్రతీ జిల్లా నుంచి 8 కళాబృందాలు ఎంపిక చేసి ప్రదర్శనలు నిర్వహించేందుకు జిల్లా పర్యాటక సమాచార శాఖ అధికారుల సమన్వయంతో వేడుకలు జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వం రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జానపద కళాకారులకు ప్రోత్సాహం అందించడం, కళాకారులను సత్కరించడం, కళారూపాలను ప్రదర్శింపజేయడం బాధ్యతగా గుర్తించి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా జానపద కళా జాతర నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పెద్ద ఎత్తున జరిగే జానపద ఉత్సవాలకు కళాభిమానులు, ప్రజలు భారీగా తరలి వచ్చి కళాకారులను ఆదరించాలని కోరారు.

మాజీ మంత్రి సమ్మయ్యకు కన్నీటి వీడ్కోలు

ప్రభుత్వ లాంఛనాలతో పరకాలలో అంత్యక్రియలు

నివాళులు అర్పించిన ప్రముఖులు



సమ్మయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న పొన్నాల లక్ష్మయ్య

పరకాల(వరంగల్ రూరల్ జిల్లా): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్యకు పరకాల ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. హైదరాబాద్ నుంచి సోమవారం రాత్రి సమ్మయ్య భౌతికకాయాన్ని పరకాలకు తీసుకువచ్చారు. సమ్మయ్య మృతదేహాన్ని చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చి కన్నీటిపర్యంతమయ్యారు.

మాజీ మంత్రి సమ్మయ్య మృతిచెందిన విషయాన్ని సీఎం కేసీఆర్ తెలుసుకుని అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించాలని ఆదేశాలు జారీ చేశారు. సమ్మయ్య భౌతికకాయంపై జాతీయ పతాకాన్ని ఉంచి ఊరేగించారు. పట్టణ శివారులోని చలివాగు సమీపంలోని ఆయన సొంత భూమిలో కుటుంబసభ్యులు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయగా వరంగల్ కమిషనరేట్ నుంచి వచ్చిన డిస్ట్రిక్ గార్డ్స్ బృందం ముందుగా గౌరవవందనం చేసింది. అనంతరం గాలిలోకి మూడు రౌండ్ల కాల్పులను జరిపారు. తదుపరి సమ్మయ్య భౌతికకాయాన్ని తమ ఆచారం ప్రకారం కుమారుడు సుజయ్ కిరణ్ ఆధ్వర్యంలో పూడ్చిపెట్టారు.

నివాళులర్పించిన ప్రముఖులు..

రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబు, ఈస్ట్‌జోన్ డీసీపీ ఇస్మాయిల్, ఆర్డీవో మహేందర్‌జీ, పరకాల ఏసీపీ సుధీంద్ర, డీఎస్పీ సదానందం, ఆర్ఎస్ఐ సురేష్, పరకాల తహసీల్దార్ హరికృష్ణ, టీపీసీసీ మా జీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి దంపతులు, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, దొంతి మాధవరెడ్డి, తాటికొండ రాజయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆరోగ్యం, మోహన్, శ్రీధర్, సాం బారి సమ్మారావు, ఇనగాల వెంకట్రాంరెడ్డి, పెసరు విజయచందర్‌రెడ్డి, ఎస్.సంతోష్‌కుమార్,నాగుర్ల వెంకటేశ్వర్‌రావు తదితరులు సమ్మయ్యకు నివాళులర్పించారు.

పోలీసు శాఖలో లేఖాస్త్రాల జోరు

ఒకరిపై మరొకరు ఆరోపణలు గుప్పించుకుంటున్న అధికారులు

ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్: పోలీసు శాఖలో లేఖాస్త్రాల యుద్ధం సాగుతోంది. తమ అధికారి అత్యంత అవినీతి పరుడంటూ కొందరు సహోద్యోగులు లేఖల్లో ఏకరువు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు పోలీసుల అధికారులు అవినీతి పరులుంటూ కరపత్రాలతో ప్రచారాన్ని మొదలు పెట్టారు. వారం రోజులుగా పత్రికా కార్యాలయాలకు అజ్ఞాత వ్యక్తుల పేరిట లేఖలను పంపుతున్నారు. వరంగల్ రూరల్ జిల్లాకు చెందిన ఓ అధికారి అవినీతి బాగోతమంటూ లేఖలో సవివరంగా పేర్కొన్నారు. ఈస్ట్ డివిజన్‌లోని సబ్ డివిజన్ కేంద్రానికి చెందిన ఇద్దరు అధికారుల మధ్య గొడవలే లేఖల రూపంలో బయటకు వచ్చినట్లు తెలిసింది.

డివిజన్ ప్రాంతానికి చెందిన ఓ అధికారి అక్రమంగా వసూలు చేపట్టారంటూ లేఖలో పేర్కొన్నారు. సంబంధిత పైఅధికారికి, సదరు అధికారికి మధ్య ఉన్న విబేధాలతోనే లేఖలు బయటకు వచ్చినట్లు తెలిసింది. డివిజన్‌లోని ముఖ్యమైన వ్యాపారులు, మద్యం సిండికేట్‌లను నుంచి నెలవారీ మాముళ్లు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. దీంతో పాటు ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఫైనాన్స్ నడిపే నలుగురు కింది స్థాయి సిబ్బందితో కలిసి అక్రమాలకు పాల్పడుతున్నట్టు పేర్కొన్నారు. గుడుంబా, గుట్కాల నిర్మూలన అంటూనే పెద్దఎత్తున మాముళ్లను వసూలు చేస్తూ ప్రభుత్వానికి, పోలీసు శాఖకు చెడు పేరును తీసుకొచ్చారంటూ తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు కారణమైన వాహనాలను సైతం డబ్బులు తీసుకొని మార్చి వేశారని, అధికారి దందాకు అధికార పార్టీ నేత వత్తాసు పలుకుతున్నాడని ఆరోపించారు.

ఒకరిని మించి మరొకరు..

తమ అధికారుల ఆగడాలు శృతిమించుతున్నాయంటూ తోటి ఉద్యోగులే లేఖలను రాస్తుండడం పోలీసు శాఖను కలవరానికి గురి చేస్తోంది. ఓ సబ్‌డివిజన్‌లో అధికారుల మధ్య అంతరాన్ని కొందరు ఉద్యోగులు పసిగట్టి రెండు వర్గాలుగా వీడిపోయి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. ఓ అధికారి ఏకంగా మఫ్టీలో బైక్‌పై ఓ రాజకీయ నాయకుడి ఇంట్లో అడ్డాపెట్టి వసూలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఓ నేత ఇంటిని అడ్డాగా చేసుకొని ఇరుపక్షాల నుంచి కామ్‌గా నొక్కేస్తున్నట్టు తెలిసింది. ఇటీవల స్వగ్రామానికి వెళ్లే క్రమంలో ఓ రాజకీయ నాయకుడి వాహనం తీసుకెళ్లి ప్రమాదానికి గురి చేసి బెదిరింపులకు పాల్పడినట్టు తెలిసింది.

ఠాణాలకు వచ్చే ఫిర్యాదుదారుల కదలికలపై నిఘా ఉంచడం మాములుగానే అంతటా ఉంటుంది. దీనికి భిన్నంగా ఇక్కడ మాత్రం ఫిర్యాదుదారులతో పాటుగా సిబ్బందిపైన కూడా తీవ్రమైన నిఘా ఏర్పాటు చేశారు. అధికారుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితిలో ఉండడంతో ఎవరి దగ్గరికి ఎవరెవరూ వస్తున్నారో పసిగట్టి సమాచారాన్ని అందించడానికి అధికారులు వేగులను తమ కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకున్నారు.

రాజధానికి చేరిన లేఖలు..

వరంగల్ జిల్లాకు చెందిన అధికారి అవినీతి బాగోతంకు సంబంధించిన లేఖలు హైదరాబాద్‌లో ఉన్నతాధికారులకు చేరాయి. వరంగల్ జిల్లాలో అవినీతి అక్రమాలు పెద్దగా జరుగుతున్నాయంటూ లేఖలో పేర్కొనడంతో ఉన్నతాధికారల దగ్గర పెద్ద చర్చనే జరిగినట్టు తెలిసింది.

గతంలో పోలీసు అధికారులపై అవినీతి ఆరోపణలున్నా, అవి బయటకు రాకుండా ఉండేవి. ప్రస్తుతం ఫ్రెండ్లీ పోలీసింగ్ నడుస్తుండడంతో సిబ్బంది సైతం పై అధికారుల ఆగడాలను సహించకలేక లేఖాస్త్రాలను సంధిస్తుండడంతో అక్రమార్కుల్లో గుబులు మొదలైంది. గతంలో సైతం ఇలాంటి లేఖలే వెలుగులోకి వచ్చి పెద్ద దుమారమే లేచింది.

ఇంటింటి సర్వేలో భూ వివరాలు నమోదు చేసుకోవాలి : తహసీల్దార్

దామెర : ప్రతీ భూమి హక్కుదారు ఇంటింటి సర్వేలో తమ భూమి వివరాలు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బి.సరిత సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని ఒగ్లాపూర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన సర్వేలో తహసీల్దార్ బి.సరిత పాల్గొని, వివరాలను సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూమి కలిగిన ప్రతీ ఒక్కరూ తమ వివరాలను అందించి, రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి సహకరించాలన్నారు. భూముల సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారదజీవన్‌రావు, జీవన్‌రావు, వీఆర్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఎంఆర్ టీకాలను వేయించాలి

తహసీల్దార్ డీఎస్ వెంకన్న, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్

ఆత్మకూరు : చిన్న పిల్లల తల్లిదండ్రులు మీజిల్స్, రూబెల్లా టీకాలను వేయించడం వలన రెండు ప్రాణాంతకమైన వ్యాధులను నివారించవచ్చని తహసీల్దార్ డీఎస్. వెంకన్న అన్నారు. మంగళవారం మండలంలోని గూడెప్పాడ్‌లోని జ్యోతిరావుపులే పాఠశాల విద్యార్థులకు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకన్న, ఎంఈవో సారయ్య, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్, హెచ్ఎం వరలక్ష్మీ, పీహెచ్‌సీ డాక్టర్ రేష్మ విద్యార్థులకు వ్యాక్సిన్‌లు వేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్, దామోదర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఈ వ్యాక్సిన్‌ను విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా వేయించాలన్నారు. ప్రభుత్వం సంపూర్ణ ఆరోగ్య



చిన్నారులకు వ్యాక్సిన్ వేయిస్తున్న తహసీల్దార్ వెంకన్న,పల్లెపాడు దామోదర్

రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి రూబెల్లా, తట్టు నివారణ వ్యాక్సిన్ వేయిస్తుందన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు తల్లిదండ్రులు తప్పకుండా ఈ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సర్వోదయ కో ఆర్డినేటర్ రవీందర్, సీహెచ్‌వో సాంబయ్య, నరేష్, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంగెంలో...

సంగెం : మండలంలోని తీగరాజుపల్లిలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శిరీష్ కుమార్ మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో జయమణి, హెల్త్ అసిస్టెంట్ కుమారస్వామి, రజిత, నిర్మల, జ్యోతి, నర్సింహస్వామి, భద్రి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

దామెరలో...

దామెర : పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయించాలని ఐసీడీఎస్ పరకాల ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జంగం రాణి సూచించారు. మంగళవారం మండలంలోని సింగరాజుపల్లిలోని అంగన్‌వాడీలో పిల్లలకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ రాణి, వాణి, ఏఎన్ఎం స్వరూప, మంజుల, ఆశా కార్యకర్తలు రమ, నిరీక్షణ, తదితరులు పాల్గొన్నారు.

'ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి'

పరకాల : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణ ఆర్టీసీ యూనియన్ పరకాల డిపో నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పరకాల ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన కోరికలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒక్కరోజు రిలే నిరాహారదీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9నెలలుగా రావాల్సిన పేస్కేల్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. జాప్యం అయినందువల్ల 30శాతం ఐఆర్ ఇవ్వాలన్నారు. ప్రైవేట్ బస్సుల అక్రమ రవాణాను అరికట్టి, అద్దెబస్సులను రద్దు చేస్తూ ఆర్టీసీ బస్సులను పెంచాలన్నారు. అర్హులైన వారికి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ రవీందర్, ప్రెసిడెంట్ రాములు, నరేందర్, శంకర్, మొగిళి, సాంబయ్య, సరేందర్, వెంకన్న, సారయ్య, సమ్మయ్య, నారాయణ పాల్గొన్నారు.

'గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక'



గ్రామసభలో మాట్లాడుతున్న ఈవోపీఆర్డీ సరస్వతి

శాయంపేట : ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేస్తామని ఈవోపీఆర్డీ సరస్వతి అన్నారు. మండలంలోని పెద్దకోడెపాకలో మంగళవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామానికి 5 యూనిట్లు కేటాయించినట్లు ఆమె తెలిపారు. రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉన్నందున గ్రామసభను వాయిదా వేయాలని స్థానికులు కోరడంతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి హరి, సర్పంచ్ రవీందర్, కార్యదర్శి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంట



శాయంపేట మండలంలో దెబ్బతిన్న పత్తి పంట

శాయంపేట : మండలంలో కురిసిన వర్షాలకు పత్తిపంట వందల ఎకరాల్లో దెబ్బతింది. రెండు రోజుల క్రితం ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో జాలు వారి పూర్తిగా మొక్క దెబ్బతింది. మండలంలో సుమారుగా 3683 హెక్టార్లలో పత్తిపంటను రైతులు సాగు చేశారు. పెద్దకోడెపాక, కొప్పుల, మైలారం, శాయంపేట, పత్తిపాకతో పాటు తదితర గ్రామాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు పిర్యాదు చేయడంతో పంటలను పరిశీలించినప్పటికీ నష్టం అంచనా వేయడానికి ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావాల్సి ఉందని చెబుతున్నారు. అధికారులు సర్వే చేసి నష్టపోయిన వారిని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

27న గోల్డ్‌మెడల్స్ స్కాలర్‌షిప్ పంపిణీ

పరకాల : మండలంలో 10వ తరగతి, ఇంటర్‌మీడియట్, ఒకేషనల్, డిగ్రీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 27న ఆర్యవైశ్య అఫిషియల్స్, ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో గోల్డ్‌మెడల్స్ స్కాలర్‌షిప్ పంపిణీ చేస్తామని ఆవోపా అధ్యక్షుడు నాగబండి విద్యాసాగర్ ఓ ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లు పొందే విద్యార్థులు ఈనెల 25న పట్టణంలోని లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్‌లో తమ వివరాలను అందజేయాలని తెలిపారు.

నగర గణేష్ ఉత్సవ సమితి ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విద్యాసాగర్

పరకాల : పరకాల నగర గణేష్ ఉత్సవ సమితిని వినాయక విగ్రహాల ప్రతిష్ఠ నిర్వాహకులు మంగళవారం ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా డాక్టర్ నాగబండి విద్యాసాగర్, సభ్యులుగా బండి సారంగపాణి, దుప్పటి సాంబశివుడు, మేర్గు శ్రీశైలం, పిట్ట వీరస్వామి, తోట రవి, కాచం గురుప్రసాద్, నాగుర్ల రాజేశ్వర్‌రావు, ఆర్‌పి జయంత్‌లాల్, మార్త విక్రం, బెజ్జంకి కర్ణాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ విద్యాసాగర్ మాట్లాడుతూ విగ్రహాల ప్రతిష్ఠాపనపై నేడు స్వర్ణగార్డెన్‌లో మధ్యాహ్నం 1గంటలకు సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన చేసే ప్రతి ఒక్కరు సమావేశానికి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేఘనాథ్, సదానందం, శ్రీనివాస్, రాంబాబు, యాదగిరి, కుమారస్వామి, కృష్ణ, గోపీనాథ్, రాము, రమేష్, శేషు, బాబురావు, సత్యనారాయణ, వెంకన్న, రమేష్, శ్రీధరాచార్య, సుధాకర్ పాల్గొన్నారు.

గీసుగొండకు 13 సబ్సిడీ ట్రాక్టర్ల మంజూరు

గీసుగొండ : మండలంలోని పలు గ్రామాల రైతులకు 13 సబ్సిడీ ట్రాక్టర్లు మంజూరైనట్లు ఏవో శ్రీనివాస్ తెలిపారు. మండలానికి వ్యవసాయ పరికరాల కొనుగోలుకు సబ్సిడీ కింద రూ. 69.17 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. 12 పెద్ద ట్రాక్టర్లు, ఒక చిన్న ట్రాక్టర్ రైతులకు సబ్సిడీపై ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇందులో ఎస్సీలకు 1, ఎస్టీలకు 1, జనరల్‌కు 10 కేటాయించినట్లు వివరించారు. రెండున్నర ఎకరాలు పట్టాభూమి గల రైతులు సెప్టెంబర్ 5లోపు బ్యాంకు కాన్సెంట్‌తో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొక్కజొన్న వలిచే యంత్రాలు, రోటోవేటర్లు, కల్టివేటర్లు, పవర్‌వీడర్లు, పవర్‌టిల్లర్లు, డిస్క్‌లు సబ్సిడీపై కావాల్సిన రైతులు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

గీసుగొండలో చురుకుగా చైల్డ్ ఇన్‌ఫో

గీసుగొండ : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ఆధార్ నంబర్‌తో చైల్డ్‌ఇన్‌ఫోలో అప్‌లోడింగ్ చేసే ప్రక్రియ గీసుగొండ మండలంలో చురుకుగా కొనసాగుతుంది. యూడైస్ ఆధారంగా మండలంలో 7454 మంది విద్యార్థులు ఆయా పాఠశాలల్లో చదువుతున్నట్లు గుర్తించారు. అయితే ఇప్పటివరకు 6410 మంది విద్యార్థుల వివరాలను అప్‌లోడ్ చేశారు.



విద్యార్థుల వివరాలను అప్‌లోడ్ చేస్తున్న సీఆర్పీలు

మిగిలిన వెయ్యి మంది విద్యార్థులు రిపీటర్స్‌లో వస్తున్నట్లు తేలింది. జిల్లాలోని అన్ని మండలాల్లో కూడా విద్యార్థుల సంఖ్యలో తేడా రావటంతో ఈ తేడాను తేల్చేందుకు డీఈవో నారాయణరెడ్డి చర్యలు చేపట్టారు. జిల్లాలోని అన్ని పాఠశాలల హెడ్మాస్టర్ల నుంచి విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన ధ్రువీకరణపత్రాన్ని తీసుకొని దానికి అనుగుణంగా సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు చైల్డ్‌ఇన్‌ఫోలో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.

కాలుష్య నివారణే పోలీసు లక్ష్యం : సీఐ



మొక్కను నాటుతున్న సీఐ శ్రీనివాస్

ఆత్మకూరు/దామెర : సమాజంలో పెరుగుతున్న నేరాలను, రోడ్డు ప్రమాదాల నివారణతోపాటు కాలుష్య నివారణే పోలీసులు లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నామని సీఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని మల్లక్‌పేట, దామెర మండలం, పసరగొండ గ్రామాల సరిహద్దుల్లో ఉన్న స్టోన్ క్రషర్స్‌లో సీఐ శ్రీనివాస్, ఎస్సైలు విఠల్, రవీందర్, సర్పంచ్‌లు మధుకర్, సరోజన విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆత్మకూరు పోలీసుస్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఇప్పటి వరకు నాలుగు లక్షలపై చిలుకు పండ్లు, తాటి, ఈత, పూల, టేకుతో పాటు పలు రకాల మొక్కలను నాటామన్నారు. పండ్ల మొక్కలను ఇంటింటికి పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

పరకాల : సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పరకాల ఫ్యాన్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం జయ డిలక్స్‌లో చిరంజీవి ఫ్యాన్స్ మండల అధ్యక్షుడు బొచ్చు బాస్కర్ ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి స్వీట్లను తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, దేవరాజు, దయాకర్, సురేష్, వెంకటేశ్వర్లు, రవీందర్, మనోహర్, మహేష్ పాల్గొన్నారు.



పరకాలలో కేక్ కట్‌చేస్తున్న చిరంజీవి ఫ్యాన్స్

"ఇది రైతుల ప్రభుత్వం. రైతులకు మేలు చేయడమే మా లక్ష్యం. రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది" ఇదీ సీఎం కేసీఆర్ ప్రకటన. కానీ వ్యవసాయ మార్కెట్లలో ఉన్న పరిస్థితిని చూస్తే చెప్పిన మాటలకు, చేసిన చేతలకు పొంతన కుదరడం లేదు. మార్కెటింగ్ చట్ట సవరణకు ప్రయత్నాలు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నామనే ప్రకటనలు అన్నదాతల్లో భవిష్యత్తుపై ఆశలు రేకెత్తిస్తున్నా.. మౌలిక సమస్యలు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంటున్నాయి. రైతులు పంటను మార్కెట్‌యార్డులకు తెచ్చినప్పటి నుంచి.. దాన్ని అమ్ముకొని ఇళ్లకు పయనమయ్యే సరికి వారి తల ప్రాణం తోకకొస్తోంది. యార్డుల్లో సిబ్బంది కొరతే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.



మార్కెట్ యార్డుల్లో
సిబ్బంది లేక ఇబ్బంది

- ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్లలో భర్తీకి నోచుకోని 60 శాతం పోస్టులు
- ఉద్యోగ నోటిఫికేషన్లలో మార్కెటింగ్‌శాఖ ఊసే లేకపాయె..
- సిబ్బంది కొరతతో పంటను మార్కెట్‌కు తెచ్చే రైతులకు అసౌకర్యం

వరంగల్ టౌన్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 14 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వాటిలో 230 మంది ఉద్యోగులు పనిచేయాల్సి ఉంది. ఇది 20 ఏళ్లకిందటి మాట. పోనీ అదే లెక్కన తీసుకున్నా.. ఇప్పుడు పనిచేస్తున్న ఉద్యోగులు 100 మందే ఉన్నారు. ఇంకా 130 మంది ఉద్యోగులను ప్రభుత్వం భర్తీ చేయాల్సి ఉంటుంది. గత పదేళ్లలో మార్కెట్ కమిటీలలో పనిచేస్తున్న ఉద్యోగులు రిటైరవుతున్నారే తప్పా... కొత్తగా రిక్రూట్‌మెంట్ జరిగిన దాఖలాలే లేవు. అలాంటప్పుడు రైతులకు ఎలా సేవలు అందించగలుగుతారనే ప్రశ్న ఉదయిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్లుగా ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఢంకా బజాయిస్తూ వస్తోంది. ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన లక్ష ఉద్యోగాల భర్తీలోనూ మార్కెటింగ్ శాఖ పేరు మచ్చుకైనా కనిపించకపోవడం గమనార్హం.

ఉద్యోగులపై పనిభారం..

వ్యవసాయ మార్కెట్ కమిటీలలో గత పదేళ్లుగా ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం పడుతోంది. ఉద్యోగుల్లో నెలకు ఇద్దరు, ముగ్గురు పదవీ విరమణ చేస్తుండటంతో ఉన్నవారిపై మరింత పనిభారం పడుతుంది. వందమంది చేయాల్సిన పనిని 40 మంది చేయాలంటే పని ఒత్తిడి ఏమేరకు ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. పని ఒత్తిడితో చాలామంది ఉద్యోగులు ఇప్పటికే అనారోగ్యం బారిన పడి సతమతమవుతున్నారు.

పత్తి సీజన్‌కు సన్నద్ధత ఏదీ?

ఉమ్మడి జిల్లాలోని సాగుభూమిలోని 60శాతం విస్తీర్ణంలో పత్తి పంటే సాగవుతోంది. దీంతో సాధారణంగా ఈసారి పత్తి దిగుబడి భారీగా ఉంటుందని, మార్కెట్ యార్డులు తెల్లబంగారంతో నిండిపోతాయని అంచనా వేస్తున్నారు. మళ్లీ భారీ మొత్తంలో పత్తి పంట మార్కెట్లను పోటెత్తే అవకాశాలే అధికం. కాగ మార్కెట్ కమిటీలలోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.

ఉమ్మడి వరంగల్ వ్యవసాయ మార్కెట్లలో ఖాళీ పోస్టుల వివరాలు

మార్కెట్ కమిటీ	మొత్తం	ప్రస్తుతం	ఖాళీలు
వరంగల్	109	46	63
నర్సంపేట	14	6	8
పరకాల	8	3	5
నెక్కొండ	3	3	0
ఆత్మకూర్	3	1	2
వర్ధన్నపేట	7	3	4
మానుకోట	14	5	9
కేసముద్రం	21	11	10
తొర్రూరు	8	3	5
జనగామ	15	8	7
ఘన్‌పూర్	6	2	4
కొడకండ్ల	5	2	3
ములుగు	13	5	8
కాటారం	4	2	2
మొత్తం	**230**	**100**	**130**

ఉన్న ఉద్యోగులతోనే లాక్కొస్తూ..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 14 వ్యవసాయ మార్కెట్ కమిటీలలో మొత్తం 230 మంది పనిచేయాలి. కానీ 100 మంది ఉద్యోగులతోనే లాక్కొస్తున్నారు. ఉద్యోగులను బుజ్జగిస్తూ, భయపెడుతూ మొత్తానికి కాలం వెళ్లదీస్తున్నారు. ఏదో.. చేతనైనకాడికి రైతులకు సేవలందించేందుకు అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్‌లో..

ఆసియాలో అతిపెద్దదిగా పేరుగాంచిన వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో మొత్తం అవసరమైన పోస్టులు 109. కాగా, ప్రస్తుతం విధుల్లో ఉన్నది మాత్రం 46 మందే. మిగతా 63 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. అంటే సగానికి సగం మందే సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నమాట. ఈ మార్కెట్ నుంచి సర్కారుకు ఏటా రూ.20 కోట్లకుపైగా ఆదాయం సమకూరుతున్నా ఖాళీ పోస్టుల భర్తీకి చొరవ చూపకపోవడం గమనార్హం.

108, 104 వాహనాల ద్వారా పౌరులకు సంచార వైద్యం అందుతున్న సంగతి తెలిసిందే. ఇకపై ఈ తరహా మొబైల్ వైద్యసేవలు పశువులకూ అందనున్నాయి. అత్యవసర వైద్యసేవలు అందక మూగజీవాల మృత్యువాతకు అడ్డుకట్ట వేసే దిశగా ఈ తరహా సేవలకు శ్రీకారం చుట్టనున్నారు. ఏదేమైనప్పటికీ పశు వైద్యం పాడి రైతుల దరిచేరే తరుణం ఆసన్నమవనుండటం హర్షదాయకం. ఈనెలాఖరులోగా సీఎం కేసీఆర్ సంచార పశువైద్య వాహనాల సేవలను ప్రారంభించనున్న నేపథ్యంలో కథనమిది.



మూగజీవాల దరికి
వైద్య సిరి

- త్వరలో అందుబాటులోకి రానున్న సంచార పశువైద్య సేవలు
- ఉమ్మడి జిల్లాకు 10 వాహనాల కేటాయింపు
- తొలి విడతలో అర్బన్‌కు మొండిచెయ్యి
- పాడిరైతులకు తప్పనున్న తిప్పలు

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 14 పశువైద్యశాలలు ఉన్నాయి. పశు పర్యవేక్షణ కేంద్రాలు, గ్రామీణ పశు వైద్య కేంద్రాలు 225 దాకా ఉన్నా, వాటిలో కనీస సౌకర్యాలు లేవు. పశువైద్యులు, సిబ్బంది తగిన సంఖ్యలో లేరు. చాలా కేంద్రాలకు సొంత భవనాలు లేవు. పశువులకు వేసే మందులను నిల్వచేసే రిఫ్రిజిరేటర్లు లేవు. సంచార పశువైద్య వాహనాల్లో మందులను నిల్వ చేసే ఏర్పాట్లు కూడా ఉండొచ్చని భావిస్తున్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున సంచార పశు వైద్య వాహనాలను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లెక్కన ఉమ్మడి వరంగల్ జిల్లాకు మొత్తం 12 వాహనాలు అందాల్సి ఉంది. ఒక్కో వాహనం ద్వారా నియోజకవర్గం పరిధిలో నాలుగు మండలాల్లోని పశువులకు వైద్యసేవలు అందుతాయి. తొలి విడతలోనే వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి(జయశంకర్) జిల్లాలకు ఈ వాహనాలు అందనున్నాయి.

'అర్బన్' జిల్లాకు మొండిచెయ్యేనా?

- సంచార పశువైద్య వాహనాల పంపిణీ విషయంలో వరంగల్ అర్బన్ జిల్లాకే ప్రభుత్వం మొండిచెయ్యి మిగిల్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు కారణం అర్బన్ జిల్లా పరిధిలో పూర్తిస్థాయి గ్రామీణ నియోజకవర్గాలు లేకపోవడం. పైగా ఈ జిల్లాలో పశు సంపద మిగతా జిల్లాల కన్నా తక్కువగా ఉండడం.
- అర్బన్ జిల్లా పరిధిలో 11 మండలాలు ఉన్నప్పటికీ వీటిలో 7 రూరల్ మండలాలు వేరే జిల్లాల పరిధిలోని నియోజకవర్గాల్లో ఉన్నాయి.
- వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలో ఉన్న భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలు సిద్ధిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్నాయి.
- కమలాపూర్ మండలం కరీంనగర్ జిల్లా పరిధిలోని హుజూరాబాద్ నియోజవర్గంలో ఉంది.
- ఐనవోలు, హసన్‌పర్తి మండలాలు అర్బన్ జిల్లా పరిధిలో ఉన్నా.. ఇవి రెండూ వరంగల్ రూరల్ జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉన్నాయి.
- ధర్మసాగర్, వేలేరు మండలాలు అర్బన్ జిల్లా పరిధిలోనే ఉన్నా... ఇవి రెండూ జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోకి వస్తాయి.
- ఖిలా వరంగల్, వరంగల్, హన్మకొండ, కాజీపేట మండలాలు పూర్తిగా అర్బన్‌మయమైన వరంల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఉన్నాయి. ఈ రెండింటిలోనూ పశు సంపద అతితక్కువ. ఈ లెక్కన తొలివిడతలో ఈ రెండు నియోజకవర్గాలకు పశు సంచార వైద్యవాహనాల కేటాయింపు దాదాపు లేనట్టేనని తెలుస్తోంది. ఇటీవల జరిగిన అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లోనూ దాదాపు ఇదే విషయం స్పష్టమైంది.

అధునాతన సాంకేతికతతో..

సంచార పశువైద్యశాలల నిర్వహణకు 104 వాహనాల తరహాలో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. అన్ని రకాల అత్యవసర మందులను అందుబాటులో ఉంచుతున్నారు. అంబులెన్సులను జీపీఆర్ఎస్‌తో అనుసంధానం చేస్తున్నారు. దీంతో వాహనం ఎక్కడ ఉందో, ఎక్కడ చికిత్స అందిస్తోందో ఎప్పటికప్పుడు తెలిసిపోతుంది. ఉపగ్రహ సేవలను కూడా పశువైద్య వాహనాలు సేవలు అందించే ప్రదేశాన్ని తెలుసుకునేందుకు వినియోగించనున్నారు. దీనికి సంబంధించిన ఒప్పందాలు రాష్ట్రస్థాయిలో ఇప్పటికే పూర్తయ్యాయి.


ఉమ్మడి వరంగల్ జిల్లాలో...

పశు వైద్యశాలలు	14
పశు పర్యవేక్షక కేంద్రాలు	107
గ్రామీణ పశువైద్య కేంద్రాలు	116
సంచార పశువైద్య కేంద్రాలు	2

టోల్ ఫ్రీ నెంబర్ 1962


సంచార పశువైద్య వాహనాలు అవసరమున్న వారి కోసం ప్రభుత్వం టోల్‌ఫ్రీ నెంబర్ 1962ను కేటాయించింది. అత్యవసర పశువైద్య సేవల కోసం ఈ నెంబర్‌కు పాడిరైతులు ఫోన్ చేస్తే వాహనం గ్రామాలకు చేరుకొని, వైద్య సేవలు అందిస్తుంది. వాహనాలను నియోజకవర్గ కేంద్రాల్లోనే నిలుపుతారు. నిర్ణీత తేదీల ప్రకారం రోజువారిగా గ్రామాల్లో పశువులకు వైద్య సేవలు అందిస్తాయి సంచార వాహనాలు.

తొలి విడతలో రాకపోవచ్చు



పశుసంపద తక్కువగా ఉండటంతో వరంగల్ అర్బన్ జిల్లాకు తొలి విడత పశుసంచార వాహనాల కేటాయింపు జరగకపోవచ్చు. అయితే ఈ వాహనాల నిర్వహణకు సంబంధించి కార్యాలయం ఏర్పాటుకు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోని పాత పశు సంవర్ధక శాఖ కార్యాలయాన్ని సమకూర్చనున్నాం. మారుమూల ప్రాంతాల్లోని పాడిరైతులకు సంచార పశువైద్య వాహనాలు ఎంతో ఉపయోగపడతాయి.

\- ఎం.భిక్షపతి, వరంగల్ అర్బన్ జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి



మౌనిక.. జీవన్మరణ పోరాటం

- లివర్ పూర్తిగా చెడిపోవడంతో తీవ్ర అనారోగ్యం
- కాలేయ దానానికి ముందుకొచ్చిన స్వచ్ఛంద సంస్థ
- శస్త్రచికిత్స చేయించే స్థోమత లేని వైనం
- దాతల సాయం కోసం ఎదురుచూపులు

ఎల్కతుర్తి (వరంగల్ అర్బన్ జిల్లా)

ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన కౌంజుల శ్రీనివాస్- శ్రీమతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. రెక్కలు ముక్కలు చేసుకొని తమ పిల్లల్ని ఉన్నత విద్యలు చదివించారు.. వెతికివెతికి తగిన సంబంధాన్ని ఎంపికచేసి పెద్ద కుమార్తె మౌనిక పెళ్లి చేశారు.. బాధ్యత తీరిందని వారు ఊపిరిపీల్చుకుంటున్న తరుణంలో, వివాహం జరిగిన సంవత్సరానికి కుమార్తె అకస్మాత్తుగా పుట్టినింటికి చేరడంతో షాక్‌కు గురయ్యారు ఆ తల్లిదండ్రులు. లివర్(కాలేయ) సంబంధ అనారోగ్యంతో బాధపడుతోందనే సాకుతో అల్లుడు తమ బిడ్డను సాగనంపాడని తెలుసుకొని కుమిలిపోతున్నారు. కన్నబిడ్డకు కాలేయ శస్త్రచికిత్స చేయించే ఆర్థిక స్థోమత లేక లోలోన కుమిలిపోతున్నారు.



అనారోగ్యం బారినపడిన కుమార్తె మౌనికతో తల్లిదండ్రులు

కాలేయదానానికి ముందుకొచ్చిన స్వచ్ఛంద సంస్థ..

మౌనిక లివర్ పూర్తిగా చెడిపోయిందని, అందువల్లే ఆమె నోటి నుంచి రక్తం పడుతోందని, అన్నం జీర్ణం కావడం లేదని వైద్యులు తెలిపారు. ఈవిషయం తెలుసుకొని కేవలం వైద్యపరీక్షల కోసమే ఇప్పటిదాకా రూ.3 లక్షలు వెచ్చించారు. పరిస్థితి విషమించడంతో ఇటీవల హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆపరేషన్‌కు రూ.30 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో నిర్ఘాంతపోయారు. లివర్ డొనేషన్(కాలేయ దానం) కోసం నిమ్స్‌లోని జీవన్ స్వచ్ఛంద సంస్థకు, విజయవాడలోని మరో స్వచ్ఛంద సంస్థలకు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. ఆ సంస్థకు చెందిన వారు లివర్ అందించేందుకు సరేనన్నప్పటికీ ఆపరేషన్ ఖర్చులకు సరిపడా డబ్బులు లేక ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తే శస్త్రచికిత్స పూర్తి అవుతుందని మౌనిక అమ్మానాన్న అంటున్నారు. మనసున్న దాతలు తమను 9908759976 నంబర్‌లో సంప్రదించాలని వేడుకుంటున్నారు.

ఎడాపెడా ఎర్రమట్టి తవ్వకాలు

ములుగు మండలంలోని మల్లంపల్లిలో అక్రమ ఎర్రమట్టి దందా కొనసాగుతోంది. స్థానికంగా అపార ఖనిజసంపదను కొందరు ఇతర ప్రాంతాలకు తరలించి జేబులు నింపుకుంటున్నారు. అర్ధరాత్రి సమయంలో అటవీ భూముల్లో తవ్వకాలు జరిపి, ఎర్రమట్టిని సేకరించి రహస్య ప్రదేశాల్లో డంప్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.. నిల్వ చేసిన ప్రదేశాల నుంచి మట్టిని ఇతర ప్రాంతాలకు వాహనాల్లో తరలిస్తున్నారు. ఈక్రమంలో వరంగల్ మార్గంలోని పలు ప్రాంతాల అటవీశాఖ అధికారులకు ముడుపులు ముట్టజెప్పుతున్నట్లు తెలుస్తోంది. వివరాలివీ..

- అటవీ భూముల్లో అర్ధరాత్రి వేళ అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు
- రహస్య ప్రదేశాల్లో డంపింగ్
- వేబిల్లులు లేకుండానే రాత్రికి రాత్రే టిప్పర్లలో తరలింపు
- మామూళ్ల మత్తులో అటవీ శాఖాధికారులు

ములుగు టౌన్ (జయశంకర్ జిల్లా)

ఎర్రమట్టి దందా అడ్డూఅదుపు లేకుండా కొనసాగుతోంది. ఎంతగా అంటే ప్రైవేటు వాహనాల్లో ఎర్రమట్టిని వేబిల్లులు లేకుండానే జయశంకర్ జిల్లా సరిహద్దులు దాటించేంతగా.. మల్లంపల్లి నుంచి ములుగు డివిజన్ కేంద్రాన్ని దాటుకొని వెంకటాపురం మండలంలోని నర్సాపూర్‌కు ఎర్రమట్టి ప్రైవేటు వ్యక్తుల భూముల్లో డంప్ చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ఆరా తీసే అటవీ అధికారులే లేకపోవడం గమనార్హం.

ట్రాక్టర్ మట్టికి రూ.14వేల ధర..

- అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే నర్సరీలు, ప్రభుత్వ ఇతర అవసరాల మేరకు అధికారులు ఎర్రమట్టిని తవ్వేందుకు అనుమతులు ఇచ్చారు. అందుకుగాను తోడినందుకు, మట్టి తరలింపునకు డబ్బులు సైతం ముట్టజెప్పుతున్నారు. అయితే సదరు వ్యాపారి ఆపేరిట తనకున్న యంత్రాలతో మట్టి తవ్వడంతోపాటు సొంత టిప్పర్లు, ట్రాక్టర్లలో మల్లంపల్లి శివారులోని ఓ ప్రైవేటు పాఠశాల ఎదుట డంప్ చేస్తున్నట్లు తెలుస్తోంది.
- ఎర్రమన్ను డంప్ చేసిన ప్రదేశం నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు ఆర్డర్లవారీగా వాహనాల్లో తరలిస్తున్నట్లు సమాచారం. ఇదేమిటని అడిగే రెవెన్యూ శాఖల అధికారులపై కాసులు కురిపిస్తూ దందా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.
- హన్మకొండ పరిసర ప్రాంతాలకైతే ట్రాక్టర్‌కు సుమారు రూ.12వేల నుంచి రూ.14వేల ధరకు మట్టిని అమ్ముకుంటున్నారంటే వ్యాపారం ఏమేరకు కొనసాగుతుందో అర్థమవుతోంది.
- ఎస్సారెస్పీ కాలువకు గండిపడగా దానిని పూడ్చేందుకు ఆశాఖ ఇంజనీరింగ్ అధికారులు ట్రాక్టర్లలో కాలువ గట్టున్న ఉన్న భారీ మట్టి దిబ్బలనుంచి మట్టిని తరలించి గండిపూడ్చారు. అయితే ఇటీవల మిగిలిన మట్టిని సదరు వ్యాపారి జేసీబీలతో సొంతానికి తరలించినట్లు తెలుస్తోంది.

ఎక్కడ చూసినా గుంతలే..

గతంలో మల్లంపల్లి - మహ్మద్‌గౌస్‌పల్లి మధ్యలోని ఓ కుంటలో అర్ధరాత్రి మట్టితోడి సమీపంలోని ఓప్రైవేటు భవన నిర్మాణానికి తరలించారు. ఆ సమయంలో పోలీసులు సైతం జరిమానా విధించారు. అయితే అటవీ, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఈ దందా సాగుతున్నట్లు ఆరోపిస్తున్నారు. మల్లంపల్లిలోని ఎస్సారెస్పీ కాలువ నుంచి మొదలుకొని సమీపంలోని అడవిలో ఎక్కడ చూసినా మట్టితోడేసిన గుంతలే దర్శనమిస్తున్నాయంటే ఏమేరకు మట్టి తరలిపోతోందో అర్థం చేసుకోవచ్చు. పైగా ఎర్రమట్టికి భలేగిరాకీ ఉంటోంది.

నర్సాపూర్ ఘటనతో వెలుగులోకి..

వెంకటాపురం మండలం నర్సాపురం గ్రామానికి మల్లంపల్లి నుంచి అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నారనే సమాచారంతో మండల రెవెన్యూ అధికారుల ఆదేశాలమేరకు స్థానిక వీఆర్‌వో శంకర్ లారీలను స్వాధీనం చేసుకున్నారు.

పంచనామా నిర్వహించి వేబిల్స్(అనుమతులు)లేనట్లు నిర్ధారించుకొని రెండు టిప్పర్లను ములుగు సబ్ కలెక్టర్ వీపీ.గౌతమ్ ఆదేశాల మేరకు కార్యాలయానికి తరలించారు. డ్రైవర్లు పారిపోయినట్లు సమాచారం. అయితే నర్సాపురానికి మూడు లారీల్లో ఎర్రమట్టి రాగా ఒక లారీలోని మట్టిని డంప్‌చేసి లారీని అక్కడి నుంచి తప్పించినట్లు సమాచారం. ఈలారీలు మల్లంపల్లికి చెందిన సదరు వ్యాపారివేనని తేలడంతో ఈ దందాపై విచారణ దిశగా రెవెన్యూ అధికారులు దృష్టి సారించారు.



మల్లంపల్లి సమీపంలో జేసీబీతో మట్టిని ట్రాక్టర్లలోకి నింపుతున్న దృశ్యం(ఫైల్)

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు

2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు

6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people

7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck

8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156

9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5

10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM

13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529


14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్

15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు

16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు

17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు

18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240

19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196

21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు

22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు

23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV

24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP

25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV

26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు

27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు

28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం

29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19

30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు

31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.

32. అజయ్‌కు అతని తల్లిదండులల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు

33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు

34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు

35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు


36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పార్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు

37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin

38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు

39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు

40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు

42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు

43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు

44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు

45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు

46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

		15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
1) ఎ	8) ఎ	16) డి	24) బి	32) సి	40) సి
2) బి	9) డి	17) బి	25) ఎ	33) బి	41) సి
3) ఎ	10) సి	18) బి	26) బి	34) ఎ	42) బి
4) సి	11) ఎ	19) ఎ	27) సి	35) సి	43) ఎ
5) ఎ	12) సి	20) సి	28) సి	36) బి	44) బి
6) బి	13) డి	21) బి	29) ఎ	37) డి	45) సి
7) సి	14) సి	22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
